జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 197 | హైదరాబాద్, మే 09 సోమవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

# విజయవంతమైన పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రౌండ్ టేబుల్ సమావేశం

- ఘనంగా పార్స్ ఖండువా ఆవిష్కరణ...
- రాష్ట్ర, జిల్లా, మండల కమిటీ లకు దిశానిర్దేశం చేసిన పార్స్ కేంద్ర కమిటీ నాయకులు





విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి ) : బహుజనులకు రాజ్యాధికారం లక్ష్యంగా ముందుకు సాగుతున్న పూలె అంబేద్కర్ రాజ్యాధికార సమితి రెండు తెలుగు రాష్ట్రాల పార్స్ అనుబంధ సంఘాల బహుజన నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఆంధ్ర ప్రదేశ్ పార్స్ అధ్యక్షుడు నమ్మి అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్స్ నేషనల్ ప్రెసిడెంట్ జెబి రాజు,పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యరావు, పార్స్ కేంద్ర వర్కింగ్ కమిటీ మెంబర్ గూడూరి సీతామహాలక్ష్మి,లోక్ జనశక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు పార్స్ కేంద్ర వర్కింగ్ కమిటీ మెంబర్ ఇనుగాల భీం రావు,పార్స్ కేంద్ర వర్కింగ్ కమిటీ మెంబర్ నేరెళ్ల కోటేశ్వరరావు, పార్స్ కోశాధికారి గురజాల శ్రీనివాస్ రావు, ప్రొఫెసర్ రవి ప్రసాద్,పార్స్ మేనిఫెస్టో కమిటీ మెంబర్ జి. గంగయ్య లు పాల్గొన్నారు. (మిగతా 2లో..)

## ఆర్థిక ఇబ్బందులున్నా...

# రైతుబంధు ఆగదు

## ఈ నెలాఖరులో రైతుల ఖాతాల్లోకి పెట్టుబడి సాయం



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: రైతుపక్షపాత ప్రభుత్వంగా జాతీయ స్థాయిలో పేరున్న తెలంగాణ సర్కార్ మరో విడత రైతుబంధు సాయం అందజేతకు సిద్ధమవుతోంది. ఆర్థికంగా సతమతమవుతునకనా, కేంద్ర సాయంలో వివక్ష అడుగడుగునా అభివృద్ధికి ఆటంకంగా మారినా సీఎం కేసీఆర్ ఇచ్చిన మాటను మరోసారి నిలుపుకునేందుకు సిద్ధమవుతున్నారు. కేంద్రం రాష్ట్ర అప్పుల సేకరణకు అడ్డంకులెన్ని సృష్టించినా రాష్ట్ర ప్రభుత్వం మరోసారి రైతుకు అండగా రైతుబంధుతో ఆదుకునేలా చర్యలు తీసుకుంటోంది, ఈ నెల 20తర్వాత వానాకాలం సీజన్‌కు సంబంధించి రైతాంగానికి చెందిన ఖాతాల్లో నగదును జమచేసేలా సీఎం కేసీఆర్ యోచిస్తున్నట్లు తెలిసింది. మొదటిరోజు ఎకరంలోపు భూమి కల్గిన రైతులకు, రెండో రోజు రెండెకరాలకు, మూడోరోజు మూడెకరాలకు ఇలా వరుసగా నిధుల సర్దుబాటుతో రైతులకు ప్రయోజనం కల్గించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ధాన్యం కొనుగోళ్లపై కేంద్ర ప్రభుత్వం అడ్డంకులు సృష్టించినా, అదనపు అప్పులు ఇవ్వకుండా ఆర్బీఐని అడ్డుకున్నా సీఎం కేసీఆర్ మనోభీష్టాన్నికి ఏ మాత్రం విఘాతం కల్గకుండా రైతుబంధుకు నిధుల సమీకరణ షురూ అయింది. యాసంగిలో 63లక్షల మందికి చెందిన 148 లక్షల (మిగతా 3లో..)

## బీజేపీ నేతలకు శాపం ఉన్నట్టున్నది..

# అందుకే నిజాలు మాట్లాడరు: హరీశ్‌రావు



సిద్ధిపేట : బీజేపీ నేతలకు నిజం మాట్లాడితే వాళ్ల తల వేయి ముక్కలవుతుందనే శాపం ఉన్నట్టుందని, అందుకే అబద్ధం తప్ప నిజాలు మాట్లాడరని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్ధిపేటలో పట్టణ కార్యకర్తల సమావేశం ఆదివారం జరిగింది. కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. పాలమూరు మీటింగ్‌లో బీజేపీ జాతీయ అధ్యక్షుడు బీజేపీ నడ్డా అబద్ధాల పురాణం మరోసారి చదివి వెళ్లారని, బీజేపీ మంత్రులకు, బీజేపీ నాయకులకు మధ్య సమన్వయ లోపం బయటపడిందన్నారు.కేంద్ర బీజేపీలో ఆధిపత్య పోరు కనిపిస్తుందని, గడ్కరీ, ఇతర మంత్రులు ఒక మాట చెబితే.. నాయకులు మరోమాట చెబుతున్నారన్నారు. బీజేపీ పార్లమెంట్‌లో ఓ మాట.. పాలమూరులో ఇంకోపాట పాడిందని ఆరోపించారు. నిన్నటి సభలో నడ్డా ప్రస్తావించిన ఐదు విషయాలపై మంత్రి స్పందించారు. 'కాళేశ్వరం ద్వారా ఒక్క ఎకరానికి నీరు రాలేదని, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని, కేంద్ర పథకాలను రాష్ట్ర ప్రథకాలుగా ప్రచారం చేసుకుంటున్నారని, బీజేపీ అధికారంలోకి వస్తే పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేస్తాం' అన్నారనీ, ఇవన్నీ అబద్ధాలేనని మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు.

## పర్యటనతో కాంగ్రెస్‌లో జోష్: ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి : పార్టీ అగ్రనేత రాహుల్ పర్యటనతో కాంగ్రెస్‌లో జోష్ వచ్చిందని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కౌలు రైతులకు ఆశలు పెంచిందన్నారు. రాహుల్ పర్యటనపై బీజేపీ నేత బండి సంజయ్, మాజీ ఎంపీ అసదుద్దీన్, మంత్రి కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. బీజేపీ, ఎంఐఎం, టీఆర్ఎస్ మధ్య అవగాహన బయటబడిందని తెలిపారు. జీఎస్టీ కశ్మీర్ విషయంలో ప్రధాని మోడీకి సీఎం కేసీఆర్ మద్దతు ఇచ్చారా లేదా? అని ప్రశ్నించారు. గాంధీ కుటుంబం ఇచ్చిన తెలంగాణ మీద మీరు బ్రతుకుతున్నారని దుయ్యబట్టారు. సిగ్గులేకుండా రాహుల్ గాంధీ ఎవరు అని మాట్లాడుతున్నారని, అవకాశం ఉండి కూడా ప్రధాని పదవిని తిరస్కరించిన గొప్ప నేత రాహుల్ అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కొనియాడారు

## తెలంగాణకు మూడు రోజులు వర్ష సూచన



హైదరాబాద్, ప్రజా పాలన ప్రతినిధి: తెలంగాణలో రాబోయే మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఉపరితల ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని, విదర్భ నుంచి కర్నాటక వరకు ఆవరించి ఉన్న ఉపరితల ద్రోణి ఆవరించి ఉందని పేర్కొంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుఫానుగా బలపడిందని చెప్పింది. రాగల 12 గంటల్లో తూర్పు బంగాళాఖాతంలో తీవ్ర తుఫాన్‌గా బలపడే అవకాశం వెల్లడించింది.

## ఎన్‌పీఏ ప్రభుత్వం తెలంగాణకు ఏమీ ఇవ్వదు: కేటీఆర్



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: ఎన్‌పీఏ ప్రభుత్వం తెలంగాణకు ఏమీ ఇవ్వదని రాష్ట్ర ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. ఆదివారం ట్విట్టర్ వేదికగా 'ఆస్క్ కేటీఆర్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నెటిజన్ల ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆరోగ్య రంగానికి భారీగా నిధులు కేటాయించినట్లు కేటీఆర్ పేర్కొన్నారు. ఆరోగ్యరంగంలో మౌలిక వసతులు కల్పిస్తున్నామని, హైదరాబాద్‌లో మూడు కొత్తగా టిమ్స్ ఆసుపత్రులను నిర్మిస్తున్నట్లు తెలిపారు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిని అప్‌డేట్ చేస్తున్నామని, 33 జిల్లాల్లోనూ వైద్య కళాశాలలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మెడికల్ కాలేజీలకు అనుబంధంగా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను నెలకొల్పుతున్నట్లు చెప్పారు. కర్నాటకలో సీఎం పదవి అమ్మకం వార్తలు బీజేపీ నిజస్వరూపమని కేటీఆర్ అన్నారు.

**ఆ ప్రశ్న గంగూలీ, జైషాను అడగాలి**

ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించకపోవడంపై కేటీఆర్‌కు నెటిజన్ ప్రశ్నించారు. దీనికి స్పందించిన కేటీఆర్ మ్యాచ్‌లు ఎందుకు నిర్వహించట్లేదో గంగూలీ, జై షాను అడగాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లోనూ ప్రజల ఆశీర్వాదంతో ప్రగతిని కొనసాగిస్తామని, వచ్చే ఎన్నికల్లో కాంగెస్, బీజేపీతోపాటు ఇతర పార్టీలు మాకు పోటీ నేనన్నారు. కేంద్రం పెట్టుబడుల ఉపసంహరణ పేరిట ప్రజల ఆస్తులను అమ్ముతోందని, హైదరాబాద్‌కు ఐటీఐఆర్ ఇవ్వడంలో కేంద్రం విఫలమైందన్న నెటిజన్.. ఎన్‌పీఏ ప్రభుత్వం తెలంగాణకు ఏమీ ఇవ్వదని కేటీఆర్ (మిగతా 3లో..)

మనువాద రాజకీయ పార్టీలు
ఇచ్చిన ఎజెండా మీద
మన అభిప్రాయాలు తెలిపితే
భిన్నాభిప్రాయాలు వస్తాయి
మన అభివృద్ధి, మన ఐక్యత శూన్యం.
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ఇచ్చిన
కాన్స్టిట్యూషన్ మీద మాట్లాడితే..
బహుజన అభివృద్ధి దేశాభివృద్ధితో పాటు
బహుజన రాజ్యాధికారం వస్తది.
పూలే అంబేద్కర్
రాజ్యాధికార సమితి
(PARS)

# విజయవంతమైన పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రౌండ్ టేబుల్ సమావేశం














**(మొదటి పేజీ తరువాయి)**

ఈ కార్యక్రమం లో పలు కీలక అంశాలపై రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యులు చర్చించి పార్స్ కార్యాచరణ ను వెల్లడించారు. మొదట మహనీయుల చిత్రపటాలకు పూలమాల లతో నివాళులు అర్పించిన అనంతరం నమ్మి అప్పారావు స్వాగతోపన్యాసం చేయగా, పార్స్ కండువా ఆవిష్కరించారు. బహుజన రాజ్యాధికారం కొరకు పలువురు పెద్దల సందేశాలు వినిపించారు. పూలె అంబేద్కర్ రాజ్యాధికార సమితి కండువాను ఆవిష్కరించారు. ఈ కండువా ప్రతీ బహుజనుడి పై ఉండేలా ప్రతీ పార్స్ సభ్యుడు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా మేనిఫెస్టో కమిటీ పలు ప్రతిపాదనలు చేసింది. పల్లె పల్లెన పార్స్ బలోపేతం కావాలన్న తలంపు తో రాష్ట్ర కమిటీ నిర్మాణాన్ని చేపట్టింది. ఇకనుండి రాష్ట్ర కమిటీ లో ఒక రాజకీయ అవగాహన కమిటీ దానికి అనుబంధంగా 38 విభాగాలను పనిచేయనున్నాయి. స్టేట్ కమిటీ లో ప్రెసిడెంట్, ఐదుగురు వర్కింగ్ ప్రెసిడెంట్ లు, 14 మంది ఉపాధ్యక్షులు, ఒక ప్రధాన కార్యదర్శి, 14 మంది చొప్పున కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు, ఒక కోశాధికారి, ఉప కోశాధికారి, 14 మంది ఈ సి మెంబర్ లు, ముగ్గురు క్రమశిక్షణ కమిటీ సభ్యులు పనిచేయనున్నారు. ప్రతీ వర్కింగ్ ప్రెసిడెంట్ కు ఐదు పార్లమెంట్ నియోజకవర్గ బాధ్యతలు, వైస్ ప్రెసిడెంట్ కు, కార్యదర్శులకు, ఈ సి మెంబర్ లకు 2 పార్లమెంట్ నియోజకవర్గాల చొప్పున విజయవాడ, కడప, అరకు నియోజకవర్గాలకు ఒక్కరు చొప్పున ఇంచార్జి బాధ్యతలు అప్పగించారు.

## ఈ సందర్భంగా డాక్టర్ కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ...

ఓటు విలువ ప్రతీ బహుజనుడికి తెలియజేసే బాధ్యత పార్స్ సభ్యులదే అన్నారు. పార్టీ కండువా ఆవిష్కరణ యాధృచ్ఛికంగా మాతృ దినోత్సవం రోజున ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా ఉంది అన్నారు. మన బహుజన నాయకుడికే మన ఓటు వేసుకుందామన్నారు. మొదట ప్రతీ సభ్యుడు నాయకుడు కావాలంటే తమ కుటుంబ సభ్యులను పార్స్ సభ్యులు గా చెయ్యాలన్నారు. ఇకనుండి మండలాల వారీగా కమిటీలు బహుజన సమస్యలపై గొంతు ఎత్తనున్నాయన్నారు. బహుజనుల సమస్యలను ఇప్పటివరకు ఏ మీడియా చూపించలేదని అందుకే బహుజనులకు సొంత మీడియా ఉండాలన్న ఉద్దేశ్యం తో మీడియా సంస్థ లను నెలకొల్పినట్లు ఆయన తెలిపారు. కమిటీ సభ్యులు అందరూ ప్రజలతో మమేకం కావాలన్నారు. పార్స్ ను బలోపేతం చేసే బాధ్యత ప్రతీ బహుజనుడిదే అన్నారు. మహిళలకు అన్ని విభాగాల్లో 50 శాతం రీప్రజెంటేషన్లు ఉండాలన్నారు. అంబేద్కర్ ఆశయమైన మాస్టర్ కీ సాధించేంత వరకు ప్రతీ బహుజనుడు పోరాడాలన్నారు. అశోక దసరా రోజున ఇప్పటివరకు ఎన్ జి ఓ గా ఉన్న పార్స్ నూతన పంథాలో పయనించునున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పార్స్ కు లక్ష రూపాయలు విరాళంగా ప్రకటించిన జస్వంత్ రావును, 10000 విరాళం ప్రకటించిన కడప పార్లమెంట్ అధ్యక్షుడు జాక ట విజయ్ శేఖర్ను ఆయన అభినందించారు.

## జెబి రాజు మాట్లాడుతూ....

అంబేద్కర్ అందరికీ ఆదర్శం గా నిలిచాడంటే ఆయన పోరాటపటిమ మాత్రమే కాకుండా ఆయన క్యారెక్టర్ ప్రతీ బహుజనుడికి ఆదర్శం అన్నారు. నిప్పు లాంటి వ్యక్తిత్వం ఉన్న శివ భాగ్యారావు చైర్మన్ గా ఉండడం మన అదృష్టం అన్నారు. కాన్షిరామ్ చెప్పినట్లు బహుజనులకు గొంతుకగా మీడియా ఉండాలన్న మాటలను ఏడు సంవత్సరాల క్రితమే గుర్తించిన శివ భాగ్యారావు రెండు ఛానల్ లను , ఒక జాతీయ పత్రిక ను ఏర్పాటు చేశారన్నారు. బహుజనులు అందరూ ఈ బహుజన మీడియా ను ఉపయోగించుకొని నాయకులు గా ఎదగాలన్నారు.

## డాక్టర్ పి.పరమశివన్ మాట్లాడుతూ...

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ప్రతి నియోజకవర్గంలోని ప్రజలకు తెలియజేయాలంటే చిత్తూరు నుండి శ్రీకాకుళం వరకు అంబేద్కర్, పూలే విగ్రహాలతో రథయాత్రను చేపట్టాలన్నారు. అందుకు గాను 50 వేల రూపాయలను పార్స్ సంస్థకు విరాళంగా కూడా ప్రకటించారు. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా పూలే అంబేద్కర్ రాజ్యాధికారం సమితికి తన వంతు సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## మాతృ దినోత్సవం సందర్భంగా గూడూరి సీతామహాలక్ష్మి కి ఘన సన్మానం....

మాతృ దినోత్సవం సందర్భంగా పార్స్ రౌండ్ టేబుల్ సమావేశం లో పార్స్ కేంద్ర కమిటీ మెంబర్, ఆంధ్రప్రదేశ్ పార్స్ ఇంచార్జి గూడూరి సీతామహాలక్ష్మిని ఘనంగా సన్మానించారు. మాతృ దినోత్సవ విశిష్టత, అమ్మ గొప్పదనం గురించి పలువురు ప్రసంగించారు.

ఈ కార్యక్రమం లో పొన్నూరు అసెంబ్లీ కంటెంట్ ఓనర్ ఎ. రమాదేవి, పార్స్ ఏపీ స్టేట్ కోఆర్డినేటర్ కటికల రవికుమార్, ప్రముఖ బీసీ నాయకుడు దాసరి కేశవులు, తాడికొండ రాములు కళ్యాణమండపం వ్యవస్థాపక అధ్యక్షులు మరియు బీసీ నాయకులు చాంద్ , దళిత మహాసభ ప్రధాన కార్యదర్శి ఎన్.బాబురావు తాళ్లూరి.రజనీకాంత్,డాక్టర్ జె. అమరేశ్వరి, డాక్టర్ విజయ్ కుమార్, టి. ప్రతాప్, మ్యాక్స్ సీఈవో ఏ. పున్నారావు, కె. ఇందిర, వై. పద్మప్రియ, జి. సంధ్య,వి, పి. ప్రకాష్, జి. రాజు లతో పాటు రాష్ట్ర నలుమూలల నుండి పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నాయకులు పాల్గొన్నారు.












# తలస్సేమియా, సికిల్ సెల్ వ్యాది పై అవగాహన సదస్సు




మంచిర్యాల టౌన్, మే 08, ప్రజాపాలన : తలస్సేమియా, సికిల్ సెల్ వ్యాది పై అవగాహన సదస్సు ఆదివారం రోజున మే 8 ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం, ప్రపంచ తలస్సేమియా దినోత్సవం పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మంచిర్యాల జిల్లా శాఖ ఆద్వర్యంలో తలస్సేమియా, సికిల్ సెల్, వ్యాది గ్రస్తుల కొరకు అవగాహన సదస్సును ఎఫ్ సి ఐ కమ్యూనిటీ హోల్ మంచిర్యాల లో నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా భారతి హెూళ్ళికేరి ఐ.ఏ.ఎస్, జిల్లా కలెక్టర్ , మెజిస్ట్రేట్ మంచిర్యాల, రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ శ్రీ డాక్టర్. జి. సుబ్బా రాయుడు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి మంచిర్యాల వచ్చారు. ఈ సందర్బంగా వారు జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంబించారు, అనంతరం వారు మాట్లాడుతూ మే 8 ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం, ప్రపంచ తలస్సెమియా నివారణ దినోత్సవం ను పురస్కరించుకుని తలస్సెమియా సికిల్ సెల్ వ్యాదిని నిర్మూలించడానికి పెళ్ళికి ముందు యువతి యువకులు హెచ్ బి ఎ 2 టెస్టు చేసుకోవలని అన్నారు, అలాగే వ్యాది గ్రస్తులు 15 రోజులకు ఒక్కసారి జీవితాంతం రక్తం ఎక్కించాలని అందుకు వేసవి కాలంలో రక్తం కొరత ఎక్కువ ఉంటుందని, యువజన సంఘాలు, స్వచ్చంద సంస్థలు ముందుకు వచ్చి తలస్సెమియాయ పిల్లల కొరకు రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే తలస్సెమియా సికిల్ సెల్ వ్యాదిగ్రస్తులకు రెడ్ క్రాస్ సొసైటి ద్వారా ఆరోగ్యశ్రీ పథకంతో మెరుగైన వైద్యం అందుతుందని అన్నారు. మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటి జిల్లా శాఖ తలస్సెమియా సికిల్ సెల్ వ్యాది గ్రస్తులకు అత్యవసర ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారందరికి సేవలు అందించడానికి అహర్నిశలు కృషి చేస్తునదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా ఛైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి , వైస్ ఛైర్మన్ చందూరి మహేందర్ , జిల్లా కోశాధికారి పడాల రవీంధర్ , కమిటీ సబ్యులు వి. మధుసూదన్ రెడ్డి , కాసర్ల శ్రీనివాస్ , కె.సత్యపాల్ రెడ్డి , ఎస్. నాగేంధర్ , యెల్ల కిషన్ , తలస్సెమియా, సికిల్ సెల్, సికిల్ తాల్ వ్యాది గ్రస్తులు, వారి తల్లి తండ్రులు, బందువులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధు ఆగదు

(మొదటి పేజీ తరువాయి)

ఎకరాలకుగానూ రాష్ట్ర ప్రభుత్వం రూ. 7412కోట్లను చెల్లింపులు చేసింది. ఇప్పటివరకు ఈ పథకం ఆరంభమైన 2018నుంచి మొత్తం ప్రభుత్వం చేసిన చెల్లింపుల మొత్తం రూ. 50,448కోట్లకు చేరుకుంది. 8 సీజన్లలో చెలల్ంపులు చేసిన ప్రభుత్వం తాజాగా నెలకొన్న ఆర్థిక క్లిష్ట పరిస్థితుల్లోనూ ఈ మహా యజ్ఞం విజయవంతంగా పూర్తయ్యేలా కార్యాచరణ చేస్తోంది. ఈ పథఖం ద్వారా 53శాతం మంది రైతులు బీసీ వర్గాలకు చెందిన వారుండగా, 13శాతం ఎస్సీ, ఎస్టీలు, 21శాతం ఇతరులు ప్రయోజనం పొందుతున్నారు. మొత్తం ఇప్పటివరకు చెల్లించిన రైతుబంధు నిధుల్లో 48శాత నిధులు బీసీ రైతులకు, 30శాతం ఇతర వర్గాలకు, 13శాతం ఎస్సీ, 9శాతం ఎస్టీలకు దక్కాయి.

సీజన్ లబ్దిదారుల సంఖ్య మొత్తం(రూ. కోట్లలో

వానాకాలం 2018 50.25 5236, యాసంగి 2018 49.13 5252

వానాకాలం 2019 51.61 6126, యాసంగి 2019 42.42 4406

వానాకాలం2020 58.02 7289, యాసంగి 2020 59.32 7367

వానాకాలం 2021 60.84 7360, యాసంగి 2021 63.00 7412

# రాహుల్ గాంధీ లంచ్.. ప్యారడైజ్ బిర్యానీ.. నీలోఫర్ చాయ్!




హైదరాబాద్: రెండు రోజుల రాష్ట్ర పర్యటనలో భాగంగా శనివారం మధ్యాహ్నం గాంధీభవన్‌లో జరిగిన రాష్ట్ర పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో నేతలకు రాహుల్ దిశానిర్దేశం చేశారు. వరంగల్ డిక్లరేషన్ గురించి విస్తృతంగా చర్చ జరిగేలా ప్రచారం చేయాలని సూచించారు.సుమారు రెండు గంటల పాటు గాంధీభవన్‌లో గడిపిన రాహుల్ గాంధీ చాలా ఉత్సాహంగా కనిపించారు. అందరినీ పలకరిస్తూ, ఫొటోలు, సెల్ఫీలు దిగారు. మధ్యాహ్నం 1:53 గంటలకు రాహుల్ గాంధీభవన్‌కు వచ్చారు. తొలిసారి వచ్చిన ఆయనకు పూలదండలు వేసి, వేద పండితుల ఆశీర్వచనం మధ్య ఘనంగా స్వాగతించారు. రాహుల్ తొలుత ఉస్మానియా వర్సిటీ విద్యార్థులు, టీపీసీసీ అధికార ప్రతినిధి మానవతారాయ్, ఓయూ పరిశోధక విద్యార్థి చనగోని దయాకర్‌గౌడ్‌లతో మాట్లాడారు. తర్వాత తెలంగాణ జర్నలిస్టుల అధ్యయన వేదిక ప్రతినిధులు బి.వేణుగోపాల్‌రెడ్డి, మధు తదితరులు తెలంగాణలో సమస్యలపై రాహుల్‌కు ఒక నివేదిక ఇచ్చారు. విస్తృతస్థాయి సమావేశం అనంతరం పార్టీ సభ్యత్వ నమోదులో క్రియాశీలంగా పనిచేసిన వారితో రాహుల్ ఫొటోలు దిగారు. గాంధీభవన్‌లో 35 ఏళ్లుగా స్వీపర్ పనిచేస్తున్న యాదమ్మను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ రాహుల్‌కు పరిచయం చేశారు. రాహుల్ ఆమెతో సెల్ఫీ దిగారు.

**ప్యారడైజ్ బిర్యానీ.. నీలోఫర్ చాయ్**

రాష్ట్ర పర్యటనలో ఉన్న రాహుల్‌గాంధీ తనకు ఎంతో ఇష్టమైన హైదరాబాద్ బిర్యానీని ఆస్వాదించారు. మధ్యాహ్న భోజన సమయంలో ఆయన ప్రత్యేకంగా ప్యారడైజ్ హెూటల్ నుంచి తెప్పించిన బిర్యానీని కోక్ తాగుతూ తిన్నట్టు గాంధీభవన్ వర్గాలు తెలిపాయి. తర్వాత పేస్ట్రీ (కేక్) తిన్న రాహుల్.. కొంతసేపటి తర్వాత నీలోఫర్ కేఫ్ నుంచి తెచ్చిన చాయ్‌ను రుచి చూశారు. అంతకుముందు జరిగిన టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో రాహుల్ హైదరాబాద్ బిర్యానీ, చాయ్ బాగుంటాయని ప్రస్తావించారు. దీంతో నేతలు వెంటనే ఈ ఏర్పాటు చేసినట్టు తెలిసింది.

# ఆదివాసీ గిరిజనుల అటవి అధికారులు బెదిరింపులు ఆపాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బొప్పాని పద్మ**



జన్నారం రూరల్ , మే08, ప్రజాపాలన.మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని ఇందన్పల్లి నాయకనపు గూడెం ఆదివాసి గిరిజన మహిళల ను ఫారెస్ట్ అధికారులు నిబంధనల పేరుతో బెదిరింపులు చేయడం ఆపాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బొప్పాని పద్మఅన్నారు. ఆదివారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇందన్ పెల్లి అటవి అధికారులు గిరిజనులను తల రూపాయలు 5,000 కట్టాలని, లేనిచో కేసులు పెట్టి జైలుకు పంపుతామని బెదిరిస్తున్నారని ఆమే ఆరోపించారు. ఆదివాసుల జీవన విధానమే తరతరాలుగా అడవి పై ఆధారపడి బతుకుతున్నారని , వీరికి ఎలాంటి ఆదాయం గాని స్థిరాస్తులు కానీ లేవని అన్నారు . అడవిని నమ్ముకుని అడవి బిడ్డలుగా బ్రతుకుతున్న వీళ్ళని అడవిలో కి రావద్దు, అనడం సరి కాదని అన్నారు .చేపలు పెట్టా రన్న నెపంతో గిరిజనులకు ఉపాధి హామీ పనుల్లో ఆటంకం కల్పించినచో, పెద్దఎత్తున ఆదివాసీ గిరిజనుల హక్కుల కోసం జిల్లా వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరిం చారు. ఆదివాసి గిరిజనులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని వారి పోడు భూములకు హక్కు పత్రాలు ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కనికరపు అశోకు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు గుడ్ల రాజన్న, సిఐటియు మండల నాయకులు బుచ్చయ్య, ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు ఎస్కే అబ్దుల్లా, ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు అజయ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎనోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌పీఏ ప్రభుత్వం తెలంగాణకు ఏమీ ఇవ్వదు: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. కేంద్రంపై రాష్ట్రాలు కలిసికట్టుగా ప్రజస్వామ్యయుతంగా పోరాడాలన్నారు.

**టీఆర్ఎస్‌ను రాష్ట్రం వెలుపలకు విస్తరించాలన్న నెటిజన్**

టీఆర్ఎస్ తెలంగాణ వెలుపలకు కూడా విస్తరించాలని ఓ నెజిటన్ పేర్కొనగా.. భవిష్యత్‌లో ఏం జరగాల్సి ఉందో ఎవరికి తెలుసునని కేటీఆర్ అన్నారు. ఆదిలాబాద్‌లో బీడీఎన్‌టీ ల్యాబ్‌ను జూలైలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. రాజకీయాల్లోకి యువత వచ్చి పట్టుదలగా కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. 244 జీవోకు అనుగుణంగా ఈడబ్ల్యూఎస్ ధ్రువపత్రం ఇవ్వాలని నెజిటన్ కోరగా.. ప్రభుత్వ కార్యకలాపాల్లో చాలా రోజులుగా బ్లాక్‌చెయిన్ వినియోగంలో ఉందన్నారు. తెలంగాణకు కేంద్రం ఏ ఒక్క ప్రముఖ విద్యాసంస్థను ఇవ్వలేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

**కేంద్రం ఇస్తుందన్న నమ్మకం లేదు..**

ఐఐఎం, ఐఐఐటీ, ఐఐఎస్ఈఆర్, ఎన్ఐడీ సంస్థల్లో ఒక్కటీ ఇవ్వలేదని, ఎనిమిదేళ్లుగా అడుగుతున్నామని, ఇక కేంద్రం ఇస్తుందన్న నమ్మకం లేదన్నారు. జీఆర్ఎస్ అంశం హైకోర్టు వద్ద పెండింగ్‌లో ఉందని, బీఆర్ఎస్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రైతు అనుకూల విధానాలతో ఏడేళ్లలో సాగు 120శాతం పెరిగిందని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో రోడ్లపైనే హత్యలతో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని ఓ నెజిటన్ పేర్కొనగా.. నేరాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కేటీఆర్ పేర్కొన్నారు. భావప్రకటన స్వేచ్ఛను దుర్వినియోగం చేసే మాధ్యమాలపై చర్యలుంటాయన్నారు. పెట్రోల్, గ్యాస్ ధరల పెంపులో మోదీ ప్రపంచ రికార్డు సృష్టిస్తారని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

# నేడే బోనకల్ ప్రాథమిక వ్యవసాయ సంఘం షాపింగ్ కాంప్లెక్స్, గోదాము ప్రారంభోత్సవం

**ముఖ్య అతిథులుగా మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**





బోనకల్, మే 8 ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన సహకార సంఘం గోదాములు, షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం కలదు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి , ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, ఎమ్మెల్సీ తాత మధు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, తెలంగాణ శాసనసభ పక్షనేత, మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, రాయల శేషగిరిరావు ,మండల ఎంపిపి కంకణాల సౌభాగ్యం, జెడ్ పి టి సి మోదుగు సుధీర్ బాబు, బోనకల్ గ్రామ సర్పంచ్ భూక్యా సైదా నాయక్, బోనకల్ ఎంపీటీసీ ,మండల వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్ ,జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్,కె విజయ కమల ,సహకార సంఘం అధికారి ఏ సుజిత్ కుమార్, డి ఈ ఓ,ఏ వీరబాబు, మండెపూడి వెంకటేశ్వర్‌రావు, సీఈవో డి సి సి బి తదితరులు పాల్గొననున్నారు.

# నిరుద్యోగ యువత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి : మంత్రి ఎర్రబెల్లి



హైదరాబాద్ : నిరుద్యోగ యువత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని మంత్రిఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం నుంచి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పోలీస్, గ్రూప్స్ ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నాయి. మంత్రి ఎర్రబెల్లి సతీమణి ఉషా దయాకర్‌రావు నేతృత్వంలో కొన్నేళ్లుగా ఎంతో మందికి ట్రస్ట్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. తాజాగా పోలీస్, గ్రూప్స్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు సోమవారం నుంచి పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్‌లో శిక్షణ కార్యక్రమం ప్రారంభం కానున్నది. ఈ సందర్భంగా శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని దయాకర్‌రావు దంపతులు కోరారు.ఉచిత రిజిస్ట్రేషన్ కోసం పాలకుర్తి తొర్రూరు టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆధార్‌కార్డ్, ఫొటోతో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. స్థానిక శ్రీనివాస గార్డెన్‌లో ప్రతి రోజు ఉదయ 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు జరుగుతాయని చెప్పారు. వివరాల కోసం 95500 32354 నంబరులో సంప్రదించాలని సూచించారు. గతంలో నిర్వహించిన శిక్షణ శిబిరాల ద్వారా దాదాపు వెయ్యి మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చాయని, ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని తెలంగాణ ప్రభుత్వం భర్తీ చేస్తున్న.. వివిధ పోస్టులకు ఎంపిక కావాలన్నారు.

# ఉరుములు మెరుపులకు మొక్కజొన్న రైతుల జాగ్రత్తలు



బోనకల్, మే 08 ప్రజాపాలన ప్రతినిధి: మండల వ్యాప్తంగా ఆదివారం సాయంత్రం అకస్మాత్తుగా వచ్చిన గాలిదుమారం, ఉరుములు మెరుపులు తో పాటు చిరుజల్లులు పడటంతో కల్లాల్లో మొక్కజొన్న ఆరబోసిన రైతులు ఉరుకులు పరుగులు పెట్టారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఎక్కడ నీటిపాలు అవుతుందని ఆతృతతో వర్షానికి ధాన్యం తడవకుండా పరదా పట్టాలు కప్పి పండించిన పంటను నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. మొక్కజొన్న గిట్టుబాటు ధర తగ్గటంతో కొనుగోలు ఆలస్యం అవుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఎక్కడ పంట నష్ట పోతాము అని గాలివాన లకు తమ పంట తమకు ఎక్కడ దక్కదని రైతులు ఉరుములు మెరుపులు వచ్చినప్పుడల్లా ఆందోళన చెందుతున్నారు.

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేడ్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ Rs 5000/-
13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, Rs 5000/-
14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ Rs 2000/-
15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ Rs 2000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315


మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన
సంపాదకీయం
సోమవారం 09, మే 2022

# అశాంతి అంచున ఆర్థికం!

ప్రస్తుతం మనం 'జనాభా లాభం' (డెమోగ్రాఫిక్ డివిడెండ్- ఒక దేశంలో పని చేసే వయసున్న జనాభా పెరగడం వల్ల జరిగే ఆర్థిక వృద్ధి) ప్రయోజనాలను పొందుతున్నాం. ఆహారోత్పత్తిలో సమృద్ధి, వైద్య విజ్ఞాన శాస్త్రాలలో పురోగతి ఫలితంగా ప్రజల సగటు జీవిత కాలం గణనీయంగా పెరిగింది. తత్ఫలితంగా 12 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసు గల వారు ఏటా భారీ సంఖ్యలో కార్మిక విపణిలోకి ప్రవేశిస్తున్నారు. స్థూల దేశియోత్పత్తి (జీడీపీ)లో 1 శాతం పెరుగుదల ఉద్యోగితలో 0.2 శాతం పెరుగుదలకు దారి తీస్తుందని అపీ జే స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అధ్యయనం ఒకటి అంచనా వేసింది. ప్రపంచ స్థాయిలో జీడీపీ 1 శాతం పెరుగుదల ఉద్యోగాల సృష్టిలో 0.3 శాతం పెరుగుదలకు దారి తీస్తుందని మరో అధ్యయనం నిర్ధారించింది. మనం శీఘ్రగతిన 10 శాతం వృద్ధి రేటును సాధించినప్పటికీ ఉద్యోగితలో పెరుగుదల కేవలం 2 శాతం మాత్రమే ఉంటుంది. కార్మిక విపణిలోకి ప్రవేశిస్తున్న యువజనులు అందరికీ ఉద్యోగావకాశాలు కల్పించడం ఈ పరిమిత అభివృద్ధితో అసాధ్యం. 2022-23 ఆర్థిక సంవత్సర కేంద్ర బడ్జెట్‌లో మూలధన వ్యయాలను గణనీయంగా పెంచారు. ఇవి సంపూర్ణంగా స్వాగతించాల్సిన కేటాయింపులు. అయితే మన యువజనులకు అవసరమైన ఉద్యోగాలు అన్నిటినీ సృష్టించడానికి ఈ సానుకూల చర్య దోహదం చేయదు. ఈ పరిస్థితులలో కొత్త ఉద్యోగాలను సమృద్ధిగా సృష్టించేందుకు నిర్దిష్ట చర్యలు చేపట్టవలసివుంది. వస్తూత్పత్తి, మేధోరంగ ఉద్యోగాల నిర్వహణకు రోబో, కృత్రిమ మేధ సాంకేతికతల వినియోగం అంతకంతకూ ఇతోధికమవుతున్నప్పటికీ మన యువజనులకు అధునాతన ఉద్యోగ నైపుణ్యాలను సంపూర్ణ స్థాయిలో సమకూర్చాలి. ఉదాహరణకు విద్యాబోధన విషయంలో విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య పరస్పర ప్రత్యక్ష సంబంధాలు తప్పనిసరి. అలాగే ఆరోగ్యభద్రత విషయంలో రోగులు, డాక్టర్ల మధ్య కూడా అటువంటిది అనివార్యం. పర్యాటకరంగం విలసిల్లాలంటే హోటళ్ల నిర్వాహకులు, పర్యాటకుల మధ్య పరస్పర ప్రత్యక్ష సంబంధాలకు అమిత ప్రాధాన్యముంది. రోబోలు, కృత్రిమమేధ మూలంగా విద్యా, వైద్య, పర్యాటక రంగాలలో సంప్రదాయ ఉద్యోగాలు అంతరించిపోయే ప్రమాదం లేదు. సమస్యేమిటంటే సదరు ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను సమకూర్చుకునేందుకు చాలా ప్రయత్నం చేయవలసి ఉంది. అయితే మన యువజనులు ప్రభుత్వోద్యోగాలు పొందేందుకే అధిక ప్రాధాన్యమిస్తున్నారు! కారణమేమిటి? ప్రభుత్వోద్యోగాలు పొందినవారు మంచి సంపాదనపరులు కావడాన్ని వారు గమనిస్తున్నారు. ప్రభుత్వేతర ఉద్యోగాలలోని వారికి ఆదాయం అంతగా లేకపోవడమనేది కూడా వారిని ప్రభుత్వోద్యోగాల వైపే మొగ్గు చూపేలా చేస్తోంది. ఈ కారణంగా విద్యా, ఆరోగ్య భద్రతా, పర్యాటక రంగాల ఉద్యోగాలకు సంబంధించిన నైపుణ్యాలను సంతరించుకునేందుకు వారు పెద్దగా శ్రద్ధ చూపడం లేదు. ఉత్పత్తి కార్యకలాపాలలో కార్మికులను భారీ సంఖ్యలో నియమించుకునేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం. ఇది ప్రభుత్వం చేపట్టవలసిన రెండో చర్య. ఒక నిర్దిష్ట పనిని కార్మికులచేత చేయించుకోవాలో లేక యంత్రాలచేత చేయించుకోవాలో పారిశ్రామికవేత్తలు నిర్ణయించుకోవల్సివుంది. ఉదాహరణకు సరుకుల రవాణా ట్రక్కులను లోడ్ చేయడమనేది యంత్రాలతో చేయించాలా లేక కార్మికులతో చేయించడమా? అనే విషయాన్ని తీసుకుందాం. సమర్థంగా, త్వరితగతిన పని పూర్తిచేసే కార్మికులు, అందునా తక్కువ కూలీకి లభ్యమైతే వారితో చేయించుకోవడం లాభదాయకమని పారిశ్రామికవేత్తలు భావిస్తారు. అయితే మన దేశంలో సంఘటిత కార్మికులకు కార్మిక చట్టాలు అనేక రక్షణలు కల్పిస్తున్నాయి. దీంతో వారిని సమర్థంగా పని చేయించుకోలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మరో సమస్య కూడా ఉంది. కార్మిక సంఘాలు ఉత్పత్తి ప్రక్రియలకు తీవ్ర అవరోధాలు సృష్టిస్తున్నాయి. ఈ కారణంగా పారిశ్రామికవేత్తలు కార్మికుల కంటే యంత్రాలనే ఎక్కువగా ఉపయోగించుకునేందుకు మొగ్గు చూపుతున్నారు. మార్గాంతరమేమిటి? కార్మిక చట్టాలను సరళీకరించడమే. ఒక యజమాని నిర్భయంగా గణనీయమైన సంఖ్యలో కార్మికులను నియమించుకోగల పరిస్థితిని కల్పించడం. అప్పుడు మాత్రమే పారిశ్రామికవేత్తలు మరిన్ని ఉద్యోగాలను సృష్టించగలుగుతారు. యంత్రాలను తక్కువగాను, కార్మికులను ఎక్కువగాను ఉపయోగించుకునే చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు మరింతగా పన్ను మినహాయింపు కల్పించాలి. ఇది ప్రభుత్వం చేపట్టవలసిన మూడో చర్య. ఇక్కడ సమస్యేమిటంటే వస్తుసేవల పన్ను (జీఎస్టీ) వ్యవస్థలో అన్ని పరిశ్రమలకు ఒకే పన్ను రేటు ఉండడం. చిన్న పరిశ్రమలు పెద్ద పరిశ్రమలతో పోటీ పడలేవు. చిన్న పరిశ్రమల మార్కెట్లు అన్నీ అంతకంతకూ కార్పొరేట్ కంపెనీలకు బదిలీ అవుతున్నాయి. మరి ఉత్పత్తి కార్యకలాపాలలో రోబోలు, స్వయం చాలక యంత్రాలు, కృత్రిమ మేధను ఉపయోగించుకునేవి కార్పొరేట్ కంపెనీలే కాదూ? దీనివల్ల ఉద్యోగాల సృష్టిలో పెరుగుదల అసాధ్యమవుతుంది. తత్కారణంగానే మన స్థూల దేశియోత్పత్తిలో 1 శాతం పెరుగుదల ఉద్యోగితలో 0.2 శాతం పెరుగుదలకు మాత్రమే కారణమవుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఈ వృద్ధి (0.3 శాతం) మన దేశంలో కంటే అధికంగా ఉందనే వాస్తవాన్ని మనం విస్మరించకూడదు. దీన్ని దృష్టిలో ఉంచుకుని చిన్న పరిశ్రమలకు, పెద్ద పరిశ్రమలకు రెండు వేర్వేరు జీఎస్టీ రేట్లను ప్రవేశపెట్టవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కెనడా, అమెరికాలలో అనేక జీఎస్టీ రేట్లు అమలులో ఉన్నాయి. అయినప్పటికీ వివిధ వస్తువులను ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి ఎటువంటి ఆటంకాలు, అవరోధాలు లేకుండా రవాణా చేయడం సాధ్యమవుతుంది. చిన్న పరిశ్రమలకు పన్ను రేటును తక్కువ స్థాయిలో నిర్ణయిస్తే అపుడు అవి పెద్ద పరిశ్రమలతో సమర్థంగా పోటీపడగలుగుతాయి. మరిన్ని ఉద్యోగాలను సృష్టించగలుగుతాయి. మూలధన వ్యయాలను గణనీయంగా పెంచి 10 శాతం వృద్ధిరేటును సాధించినప్పటికీ, ఉద్యోగాల సృష్టిలో పెరుగుదల 2 శాతానికి మించి ఉండదు. ఇది, కొత్తగా కార్మిక విపణిలోకి ప్రవేశిస్తున్న మన యువజనుల ఉద్యోగ అవసరాలను ఏమాత్రం తీర్చలేదు. కనుక ఉద్యోగాలను సమృద్ధంగా సృష్టించేందుకు మనం ప్రత్యేక ప్రయత్నాలు చేయవలసిన అవసరముంది. ఇది జరగని పక్షంలో నిరుద్యోగం మరింతగా పెచ్చరిల్లిపోతుంది. అది సమాజంలో అంతులేని అశాంతికి దారితీస్తుంది.

# రాక్షసరాజ్యానికి రాళ్లెత్తిన కుబేరులు




రెండు డజన్ల మందికి పైగా జర్మన్ వ్యాపార, పారిశ్రామిక దిగ్గజాలు రీచ్ స్టాగ్ (జర్మన్ పార్లమెంటు దిగువ సభ) అధ్యక్షుడు హెర్మన్ గోరింగ్ అధికార నివాసానికి తరలివచ్చారు. జౌళి పారిశ్రామికుడు, ఆయుధ బేహారి గుంథేర్ క్వాన్డ్‌బీ ఉక్కు పారిశ్రామిక వేత్త ఫ్రెడరిఖ్ ఫ్లిక్, ఫైనాన్షియర్ ఆగస్ట్ వాన్ ఫింక్, బీమా దిగ్గజ కంపెనీ అలియెన్జ్ సిఈఓ కర్ట్ షిమిట్, కెమికల్స్ కాంగ్లోమెరేట్ ఐజి ఫార్బెన్, పొటాష్ ఉత్పత్తిలో అగ్రగామి కంపెనీ వింటెర్ షెల్ ఎక్జిక్యూటివ్ లు, ఉక్కు సామ్రాజ్యాధిపతి గుస్తావ్ క్రుప్ మొదలైన భాగ్య చక్రవర్తులు గోరింగ్ నివాసానికి వచ్చిన వారిలో ఉన్నారు. అప్పటికి మూడు వారాల క్రితం (1933జనవరి 30 న) నేషనల్ సోషలిస్ట్ పార్టీ అధినేత అడాల్ఫ్ హిట్లర్ బెర్లిన్ లో అధికారాన్ని హస్తగతం చేసుకున్నాడు. ఒక రహస్య ఒప్పందం ప్రకారం హిట్లర్ ను ఛాన్సలర్ (ప్రధానమంత్రి)గా జర్మనీ అధ్యక్షుడు పాల్ వాన్ హిండెన్ బర్గ్ నియమించారు. పారిశ్రామిక వేత్తలు, ఫైనాన్షియర్స్, కార్పొరేట్ ఎక్జిక్యూటివ్ లు, యాజమాన్య కుటుంబాల వారసులకు తన 'విధానాలను వివరించేందుకు' నాజీ ప్రభుత్వాధినేత సంకల్పించారు. మొదటి ప్రపంచ యుద్ధం పర్యవసానాలతో కుదేలయిపోయిన జర్మన్ ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణానికి సంబంధించి హిట్లర్ గట్టి హామీ ఇవ్వగలడని ఆ సంపన్నులు విశ్వసించారు.

గోరింగ్ నివాసానికి ఆ కుబేరులు గంపెడాశలతో సమయానికే చేరుకున్నారు. అయితే వారు ఎంతగానో అభిమానించే హెర్మన్ గోరింగ్ స్వయంగా స్వాగతం పలకలేదు. పైగా పావు గంట ఆలస్యంగా వచ్చాడు. ఆయన వెనుకనే హిట్లర్ ప్రభుత్వ ప్రధాన పిఆర్ఓ వాల్థేర్ ఫంక్ వచ్చాడు. కొత్త ఛాన్సలర్ హిట్లర్ తన ప్రధాన ఆర్థిక సలహాదారు ఓట్టో వాజేనర్ తో కలిసి ఆ తరువాత వచ్చాడు. నాజీ పార్టీకి మద్దతు సాధించేందుకు కోట్లకు పడగలెత్తిన జర్మన్ ప్రముఖులతో హిట్లర్ సహచరులు సంవత్సరాలుగా నెరపిన సంబంధాల ఫలితంగానే ఈ సమావేశం జరిగింది. ప్రతి ఒక్కరితో కరచాలనాలు ముగిసిన తరువాత హిట్లర్ ప్రసంగాన్ని ప్రారంభించాడు. గంటన్నరసేపు ఎటువంటి నోట్స్ పై ఆధారపడకుండా ఏకధాటిగా ఆ ప్రసంగం సాగింది. విధానపరమైన హామీలు ఇవ్వడానికి బదులు నాటి రాజకీయ పరిస్థితుల గురించి నిశితంగా విశ్లేషించాడు. కార్మిక సంఘాలపై నిషేధం, పునరాయుధీకరణ, యుద్ధం, జర్మన్ సమాజం నుంచి యూదుల ఏరివేత గురించి హిట్లర్ ఒక్కమాటా మాట్లాడలేదు. అయితే భవిష్యత్తులో రానున్న వాటి గురించి ఆయన సూచనప్రాయంగా చెప్పాడు: 'అవతలి పక్షం వారిని పూర్తిగా అణచివేయాలంటే మనం మొదట సంపూర్ణాధికారాన్ని సాధించుకోవాలి'. జర్మనీ సర్వాధినేతగా తన ఎదుగుదలకు మద్దతునివ్వడమంటే అది వాస్తవానికి మీ ఆర్థిక సామ్రాజ్యాలను మరింతగా విస్తరించుకోవడం, పటిష్ఠం చేసుకోవడమే అవుతుందని' హిట్లర్ దృఢ స్వరంతో చెప్పాడు. అదెలా సాధ్యమవగలదో కూడా ఆ నాజీ నాయకుడు విశదీకరించాడు. రెండు వారాల వ్యవధి (1933 మార్చి 5) లో జరగనున్న జాతీయ ఎన్నికలలో జర్మన్ ప్రజలు దేశ భవిష్యత్తును నిర్ణయించనున్నారని చెబుతూ అవే చివరి ఎన్నికలవుతాయని హిట్లర్ వ్యాఖ్యానించాడు. ఏమైనాసరే జర్మనీలో ప్రజాస్వామ్యం పతనమవుతుందని స్పష్టం చేశాడు. 'ఎన్నికల ఫలితాలు ఎలా ఉన్నప్పటికీ వెనుకడుగు వేసే ప్రసక్తే లేదు. రాజ్యాంగ పద్ధతుల ప్రాతిపదికన లేదా ఇతర ఆయుధాలతోనో పోరాటం తుది దాకా జరిగితీరుతుంది. ఆ పోరు మరింత బృహత్ త్యాగాలను డిమాండ్ చేస్తోందని' హిట్లర్ విస్పష్టంగా చెప్పాడు. నాజీ పార్టీని గెలిపించకపోతే అంతర్యుద్ధం ప్రజ్వరిల్లుతుందని బెదిరించాడు. 'ఈ ఎన్నికలు కల్పిస్తున్న గొప్ప అవకాశాన్ని జర్మన్ ప్రజలు గుర్తించగలరని ఆశిస్తున్నాను. వాటి ఫలితాలు జర్మన్ చరిత్రను రాబోయే పదేళ్లు, బహుశా వందేళ్ల పాటు నిర్దేశిస్తాయని' హిట్లర్ అన్నాడు. ఆ సమావేశంలో పాల్గొన్న వ్యాపార, పారిశ్రామిక దిగ్గజాల ప్రతినిధిగా ఉక్కు పారిశ్రామిక వేత్త గుస్తావ్ క్రుప్ హిట్లర్ ప్రసంగానికి ప్రతి స్పందించారు. నిజానికి ఆయన ఆర్థిక విధానంపైన ఒక విస్తృత మెమొరాండం సిద్ధంచేసుకొని, హిట్లర్ కు ఇవ్వాలన్న సంకల్పంతో మరీ ఈ సమావేశానికి వచ్చారు. అయితే జర్మన్ ప్రజాస్వామ్యాన్ని అంతమొందించడమే హిట్లర్ లక్ష్యమని తేటతెల్లమవడంతో చొరవ తీసుకోవడం మంచిది కాదని క్రుప్ భావించారు. 'తన భావాలను స్పష్టంగా వివరించినందుకు' హిట్లర్ కు అందరి తరఫున క్రుప్ వినయ విధేయలతో కృతజ్ఞతలు తెలిపాడు. క్రుప్ వ్యాఖ్యలు విన్న తరువాత మిగతా వారినెవ్వరినీ హిట్లర్ ఎటువంటి ప్రశ్నలూ అడగలేదు. ఆ సమావేశం నిర్వహణ వెనుక ఉన్న అసలు లక్ష్యమేమిటో వెల్లడించే బాధ్యతను ఆతిథేయి గోరింగ్ కు అప్పగించి హిట్లర్ అక్కడనుంచి నిష్క్రమించాడు.

ఆర్థిక వ్యవస్థను సుస్థిరపరుస్తామనే హామీ ఇస్తూ గోరింగ్ అసలు విషయానికి ఉపక్రమించాడు. వ్యాపార పారిశ్రామిక రంగాలలో సుస్థిర శాంతి నెలకొనాలంటే హిట్లర్ నేతృత్వంలోని కొత్త రాజకీయ కూటమి మార్చి 5 ఎన్నికలలో గెలిచితీరాలని గోరింగ్ స్పష్టం చేశాడు. దానితోపాటుగానే, ఎన్నికల ప్రచారం నిమిత్తం నాజీ పార్టీకి డబ్బు అవసరమనీ, ఈ సమయంలోనైనా తప్పనిసరిగా ఆర్థిక త్యాగాలు చేయాలని స్పష్టంచేసి, గోరింగ్ వెంటనే నిష్క్రమించాడు. అప్పుడు ఆర్థిక వేత్త హిజాల్మార్ షాప్ట్ రంగ ప్రవేశం చేశాడు. తొలి, మలి వక్తల వలే కాకుండా ఈయన నేరుగా అసలు వ్యవహారంలోకి వచ్చాడు. ఎన్నికల ప్రచారానికి గాను 30 లక్షల రీచ్ మార్క్ ల (నేడు 2 కోట్ల అమెరికన్ డాలర్లకు సమానం) నిధి సేకరణకు సహాయపడాలన్నాడు. నాజీ పార్టీ, దాని భాగస్వామి జర్మన్ నేషనల్ పీపుల్స్ పార్టీ ఎన్నికల ప్రచార వ్యయాలకు ఆ డబ్బు అవసరమని చెప్పాడు. ఎక్కడ నుంచి ఎంతెంత సేకరించాలో అక్కడికక్కడే నిర్ణయాలు జరిగాయి. రుహ్ర్ పారిశ్రామిక ప్రాంతంలోని బొగ్గు, ఉక్కు పరిశ్రమలు పది లక్షల రీచ్ మార్క్ లు, పొటాష్ మైనింగ్, కెమికల్స్ ఇండస్ట్రీస్ నుంచి ఐదులక్షల రీచ్ మార్క్ ల చొప్పున చెల్లించేందుకు నిర్ణయం జరిగింది. మిగతా పదిలక్షల రీచ్ మార్క్ లను ఆటో మొబైల్ పరిశ్రమలు, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కంపెనీల నుంచి సేకరించాలని నిర్ణయించారు. ఈ మొత్తంలో 75 శాతాన్ని నాజీ పార్టీకి, మిగతా మొత్తాన్ని దాని భాగస్వామి పక్షానికి చెల్లించేందుకు ఆ వ్యాపార, పారిశ్రామిక ప్రముఖులు అంగీకరించారు. ఆ సమావేశంలో హిజాల్మార్ ఆఖరులో ఓ అత్యంత క్లుప్త, విలువైన వ్యాఖ్యనొకదాన్ని చేశాడు. అది: 'అండ్ నౌ, జంటిల్ మెన్, టు ది క్యాష్ రిజిస్టర్!' ఆర్థిక విధానంపై చర్చ అన్న హిట్లర్ ఆహ్వానం నిజానికి ఇలా నిధులను సేకరించడానికేనన్నది స్పష్టం. నాజీ పార్టీ ఆర్థిక పరిస్థితి ఆ సమయంలో అత్యంత దారుణంగా ఉన్నది. ఆ పార్టీ కోటీ 20 లక్షల రీచ్ మార్క్ ల మేరకు అప్పుపడివున్నది. ఆ పరిస్థితుల్లో జాతీయ ఎన్నికలలో పాల్గొనడం అసాధ్యం. అందువల్లనే ఈ సమావేశం. ఇది జరిగిన కొద్దిరోజులకే సదరు వ్యాపారస్తులు, పారిశ్రామిక వేత్తలు ఒక ప్రైవేట్ బ్యాంక్ లో ఒక ట్రస్ట్ పేరిట హిజాల్మార్ ప్రారంభించిన ఖాతాలో విరాళాలను జమ చేయడం ప్రారంభించారు. ప్రజాస్వామ్య అంతానికి ఆర్థిక వనరులు సమకూర్చేందుకు వారు ఏమాత్రం సంకోచించలేదు! గోరింగ్ ఇంట సమావేశం జరిగిన మరుసటి రోజు (ఫిబ్రవరి 21) 35 ఏళ్ల జోసెఫ్ గోబెల్స్ తన డైరీలో ఇలా రాసుకున్నాడు: 'ఎన్నికలకు 30 లక్షల రీచ్ మార్క్ లు సమకూరనున్నాయనే ఆనందకరమైన వార్తను గోరింగ్ తీసుకువచ్చాడు. గొప్ప విషయం! నేను వెంటనే యావత్ ప్రచార యంత్రాంగాన్నీ అప్రమత్తం చేశాను. ఇక ప్రచార కార్యకలాపాలు ఒక వేడుకగా జరుగుతాయి....అవసరమైన డబ్బు ఉంది కదా'. నిధులు లేకపోవడం వల్ల బెర్లిన్ లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ఎంత నిరుత్సాహకర పరిస్థితి నెలకొనివుందో అదే డైరీలో అంతకు ముందు రోజు గోబెల్స్ రాశాడు. 24 గంటలలో ఎంత తేడా!

# రైతులకు శాపంగా మారిన విద్యుత్ సంస్కరణలు

మూడు సంవత్సరాల క్రింద అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని బలోపేతం చేసి ఆర్థిక, సాంకేతిక, సుస్థిరమైన శక్తివంతమైన సమర్థవంతమైన వ్యవస్థను రూపొందించాలి అన్న మాటలకు విరుద్ధంగా పనిచేస్తున్నది. మొదట్లో మేకపోతు గంభీర్యం ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం క్రమంగా కేంద్రం ప్రవేశపెట్టిన సంస్కరణలల్లో భాగమయ్యింది. నిర్దేశిత మూడు విద్యుత్ సంస్కరణలు అమలు చేసి, మధ్యప్రదేశ్ తర్వాత విద్యుత్ రంగంలో సంస్కరణలు అమలు చేసిన రెండో రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. తద్వారా జీఎస్‌డీపీలో 0.15 శాతం మేర అంటే రూ.1,515 కోట్ల మేర అదనపు రుణాలు స్వీకరించేందుకు కేంద్ర ఆర్థిక శాఖ అనుమతి పొందింది. కోవిడ్ మహమ్మారి ఆర్థిక వ్యవస్థపై చూపిన ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు వీలుగా జీఎస్‌డీపీలో 2 శాతం అదనంగా రుణాలు తీసుకునేందుకు పరిమితిని పెంచింది. అయితే ఇందులో 1 శాతానికి షరతులు విధించింది. పౌర కేంద్రీకృత సంస్కరణలు అమలు చేస్తే ఈ 1 శాతం రుణ పరిమితినీ వాడుకోవచ్చని పేర్కొంది. విద్యుత్ సంస్కరణలు మూడింటిలో ఒకటైన విద్యుత్ సబ్సిడీల ప్రత్యక్ష నగదు బదిలీని 2020 డిసెంబర్ 31లోపు ఒక్క జిల్లాలోనైనా పూర్తి చేస్తే జీఎస్‌డీపీలో 0.15 శాతం మేర అదనపు రుణాలకు అర్హత లభిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సంస్కరణను అమలు చేసింది. 2020 సెప్టెంబర్ నుంచి విద్యుత్ రాయితీలను ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా ఇస్తూ శ్రీకాకుళం జిల్లా నుంచి శ్రీకారం చుట్టింది. ఏప్రిల్ 1 కల్లా అన్ని జిల్లాల్లో ఇలాగే అమలు చేయనుంది. ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్ అమలు చేసిన సంస్కరణల కారణంగా రూ.9,190 కోట్ల మేర అదనపు రుణాలకు అర్హత లభించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మరో వెసులుబాటు కల్పించింది. ఏపీతోపాటు పది రాష్ట్రాలకు అదనంగా అప్పులు చేసుకునేందుకు కేంద్రం అనుమతిచ్చింది. విద్యుత్ సంస్కరణలు అమలు చేస్తున్నందుకు వీలుగా ఈ వెసులుబాటు కల్పించింది. మొత్తంగా పది రాష్ట్రాలకు రూ. 28,204 కోట్లు అదనపు అప్పులు చేయడానికి అనుమతి ఇచ్చింది. విద్యుత్ సంస్కరణలు అమలు చేసిన రాష్ట్రాలకు మాత్రమే ఎఫ్ఆర్‌బీఎం పరిమితి అరశాతం పెంచినట్లు తెలుస్తోంది. కేంద్రం తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణలను తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకించింది. అదనంగా అప్పు చేసేందుకు కేంద్రం అనుమతి ఇవ్వకపోయినా, విద్యుత్ సంస్కరణల్లో భాగంగా వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టేది లేదని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. సుమారు 25వేల కోట్ల నష్టం వచ్చినప్పటికీ తాము కేంద్ర విద్యుత్ సంస్కరణలను అమలు చేయలేమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే అదనంగా అప్పులు చేసుకునేందుకు అనుమతిచ్చిన రాష్ట్రాల జాబితాలో తెలంగాణ రాష్ట్రం లేదని తెలుస్తోంది. విద్యుత్ రంగంలో సంస్కరణలు తెచ్చేందుకు ముందుకు రాని రాష్ట్రాలకు రుణాలివ్వడం నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సంస్థలను ఆదేశించింది. తెలంగాణ జెన్‌కోకు జాతీయ విద్యుత్ ఆర్థిక సంస్థ(పీఎఫ్‌సీ), గ్రామీణ విద్యుత్ విద్యుదీకరణ సంస్థ(ఆర్ఈసీ)ల నుంచి రూ.20 వేల కోట్ల రుణాల పంపిణీ నిలిచిపోయింది. కేంద్ర ప్రభుత్వ నూతన సంస్కరణలు రైతుల పాలిట శాపంగా మారనున్నాయా? అంటే అవుననే సమాధానమే వస్తోంది. కేంద్రం చెప్పిన సంస్కరణలు అమలు చేస్తేనే రాష్ట్ర ప్రభుత్వాలకు రుణాలు అందుతుండడంతో ఈ సంస్కరణలు తప్పనిసరి అయ్యాయి. ఆత్మనిర్భర్ భారత్ పథకం కింద రుణాల కోసం ఈ నిబంధనలు తప్పనిసరిగా మారాయి. ఇన్నాళు రైతులకు ఉచిత విద్యుత్ అందగా కేంద్ర సంస్కరణలతో మోటార్లకు మీటర్లు బిగించనున్నారు. దీంతో వ్యవసాయ విద్యుత్‌కు ఇక నుంచి లెక్క పక్కా కానుంది. ఇప్పటికే విద్యుత్ సంస్థలు రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ విద్యుత్ లెక్కను తేల్చేపనిలో నిమగ్నమయ్యాయి. ఇప్పటికే వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ అందించే ట్రాన్స్‌ఫార్మర్‌లకు మీటర్ల బిగింపు కార్యక్రమం మొదలైంది. ఈ నేపథ్యంలో వ్యవసాయ బోర్లకు మీటర్లను బిగిస్తే రైతులకు ఉచిత విద్యుత్ అందుతుందా? లేదా? మీటర్లు బిగిస్తే రైతులు బిల్లులు చెల్లించాల్సిందేనా? అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్‌లకు మీటర్లు బిగిస్తే ఒక్కో బోరు మోటారు ఎంత విద్యు త్‌ను వినియోగిస్తోందన్న లెక్కలు తేలడంతో పాటు అందుకు సంబంధించిన బిల్లులు సైతం రానున్నాయి. దీంతో రైతులకు కొత్త చిక్కులు ఎదురుకానున్నాయి. గతంలో 2004కు మునుపు రైతులు సర్‌చార్జీలు, ఇతర చార్జీలను వ్యవసాయ బోర్లకు చెల్లించేవారు. అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కి రాగానే రైతులకు ఉచిత విద్యుత్ పేరిట అన్నింటినీ మాఫీ చేసింది. 2004 నుంచి ఇప్పటి వరకు రైతులకు ఉచిత విద్యుత్ పథకం కొనసాగుతూ వస్తో ంది. వ్యవసాయ బోర్లకు రైతులు నయా పైసా చెల్లించకుండా పంటలు పండించుకుంటున్నారు. కానీ, అలాంటిది తాజాగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో ట్రాన్స్‌ఫార్మర్‌లకు మీటర్లను బిగించే ప్రక్రియ మొదలై రైతులకు ఇబ్బందిక రంగా మారుతోంది. ఈ కొత్త నిబంధనలు ఉచిత విద్యుత్‌కు దూరం చేస్తా యా? అన్న సందేహాలను కలిగిస్తున్నాయి. కేంద్రం తానా అంటే రాష్ట్ర ప్రభుత్వం తందానా అంటున్నది. రైతులకు ఉచిత విద్యుత్ అమలు చేయకుండా బిల్లులభారం తప్పదని ప్రజలు గ్రహించాలి. మీటర్ల బిగింపు ప్రక్రియ మొదలు కావడంతో రైతుల్లో దడ మొదలైంది. అయితే, ఉచిత విద్యుత్‌కు బ్రేకులు పడితే కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఎంతైనా ఉంది. బీజేపీ ప్రభుత్వం గద్దె నెక్కేందుకు బూటకపు హామీలు ఇచ్చి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న ప్రభుత్వం ఇప్పుడు అందుకు విరుద్ధంగా నడుచుకుంటుంది. పెట్రోలు, డీజిల్, రవాణా రేట్లు, వ్యవసాయ పెట్టుబడి రెట్టింపు అయ్యాయి, దిగుబడి, గిట్టుబాటు ధరలు తగ్గాయి. రాబోయే రోజులలో వ్యవసాయం కష్టంగా మారనున్నది. రైతులు విద్యుత్ సంస్కరణలు క్షున్నంగా అధ్యయనం చేసి వాటిని ఉపసంహరించుకునే వరకు ఉద్యమ బాట పట్టాలి.

**డాక్టర్. యం. సురేష్ బాబు,**
**రాష్ట్ర అధ్యక్షులు, ప్రజాసైన్స్ వేదిక. 9989988912**

# సింగరేణి యాజమాన్యం వెంటనే చర్యలు తీసుకోవాలి

## టి.యన్.టి.యు.సి నాయకుల డిమాండ్




బెల్లంపల్లి మే 7 ప్రజా పాలన ప్రతి నిధి: మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం లోని శాంతి ఖని లాంగ్ వాల్ గని నుండి సింగరేణి కి చెందిన పైపులను అక్రమంగా తరలించిన, శాంతి ఖని ఫిట్ కార్యదర్శి టీబీజికేఎస్ , నాయకుడు దాసరి శ్రీనివాస్, అతనికి సహకరించిన గని ఏజెంట్ వెంకటేశ్వర్ ల పై ,అధికారులు జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని టీ ఎన్ టి యు సి నాయకులు ఆదివారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని స్థానిక బాబు క్యాంప్ ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, శాంతి ఖని లాంగ్ వాల్ ప్రాజెక్ట్ లో అనేక అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయని, గని నుండి పట్టపగలు 38 పైపులను టీబీజికేఎస్ గని స్థాయి నాయకుడు, ఇంటికి తరలించడం రెడ్ హ్యాండెడ్ గా, దొరికిన సింగరేణి యాజమాన్యం ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. శాంతిఖని గనిలో సిఎంఎస్ యంత్రాన్ని దింపి సంవత్సరం కాలం గడుస్తున్నా, ఇప్పటి వరకు ఉత్పత్తి పొందలేకపోయారని, గనిలో కార్మికులు చిన్న చిన్న తప్పులు చేసిన కార్మికులకు, చార్జిషీట్ ఇచ్చి, మెమోలు జారీ చేసి, సస్పెండ్ చేసే అధికారులు, గని నుండి 38 పైపులను దొంగిలించి దొరికిన నాయకుడిపై ఇప్పటివరకూ ఎందుకు చర్యలు తీసుకోలేదని వారు ప్రశ్నించారు. యాజమాన్యం, గుర్తింపు సంఘం టి బి జి కే ఎస్ కు తొత్తుగా మారిందని, టీబీజీకేఎస్ నాయకులు చేస్తున్న అవినీతి కార్యకలాపాలకు యాజమాన్యం సహకరిస్తుందని అన్నారు. ఇలాంటి చర్యలను కార్మిక సంఘంగా టీఎన్టీయూసీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. గుర్తింపు సంఘం నాయకులు గా చలామణి అవుతూ మస్టర్లు పడుతూ, విధులకు హాజరు కాకుండా నెల నెల జీతాలు పొందుతూ,సింగరేణి సొత్తును అక్రమంగా తరలిస్తున్న వారికి శ్రమశక్తి అవార్డు ను ఎలా ఇస్తారని వారు ప్రశ్నించారు. వెంటనే ఆయనకు ఇచ్చిన శ్రమశక్తి అవార్డును వెంటనే వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పైపులు తరలించడానికి గని ఏజెంట్ వెంకటేశ్వర్లు పూర్తిగా సహకారం అందించారని, ఏజెంట్ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ లు కలిసి డబ్బులు దండుకుంటున్నారని వారు ఆరోపించారు. సింగరేణి సొత్తును అక్రమంగా తరలించిన శ్రీనివాస్ ని, దించడానికి సహాయపడిన ఏజెంటు వెంకటేశ్వర్లును వెంటనే సస్పెండ్ చేయాలని, లేనిపక్షంలో ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు, జిఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు టి, మనీ రామ్ సింగ్, అమానుల్లాఖాన్,బొల్లు మల్లయ్య, గద్దల నారాయణ, చింతల రమేష్, రాజ్ కుమార్ పాండే, నామసాని సత్యనారాయణ, మచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ అధ్యక్షుడు ఆధ్వర్యంలో సిలిండర్ల పంపిణీ



కొడిమ్యాల, మే 08(ప్రజా పాలన ప్రతినిధి) : కొడిమ్యాల మండలంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఉచిత గ్యాస్ సిలిండర్ ల పంపిణీ.కేంద్ర ప్రభుత్వం ప్రదానమంత్రి ఉ జ్వలయోజన ద్వారా ప్రతి ఇంటికి ఉచిత సిలిండర్ లను అందిస్తుంది, అందులో భాగంగా కొడిమ్యాల లో బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఎర్రోజు. శ్రీనివాస చారి గ్రామంలోని సుమారు 25 మందికి హెచ్.పి. గ్యాస్ గోవిందారం వారు ఉచిత సిలిండర్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ నాంపెల్లి రాజేశం, అంకం జనార్దన్, మచ్చ రాజు,అంకంమహేందర్ మరియు పాల్గొన్నారు.

## అఖిల భారత జర్నలిస్ట్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షునిగా ఇంద్రాల హరీష్



కోరుట్ల, మే 08(ప్రజాపాలన ప్రతినిధి): అఖిల భారత జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ అధ్యాక్షులు రాజేష్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కార్యవర్గాన్ని అఖిల భారత జర్నలిస్ట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.ఏ ముషావిర్ సమక్షంలో ఆదివారం జరిగిన ఎన్నికలలో జిల్లాలోని అన్ని మండలాల సభ్యులు పాల్గొని అఖిల భారత జర్నలిస్ట్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షునిగా ఇంద్రాల హరీష్ , ఉపాధ్యాక్షునిగా మహ్మద్ జాకీర్ హుస్సేన్, కార్యదర్శిగా వెంకటరెడ్డి , సహాయ కార్యదర్శులుగా మిర్జా ముక్రం , కోశాధికారిగా లతిష్,కార్యనిర్వాహక సభ్యులుగా వాసం అజయ్ కుమార్ , అబ్బుల్ రహీం, గుండేటి ప్రదీప్ లను ఎన్నుకోవడం జరిగిందని అఖిల భారత జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.ఏ ముషావిర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికయిన నూతన అధ్యక్షులు హరీష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తననీ ఎన్నుకున్న జర్నలిస్ట్ లకు ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం,జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని అన్నారు...

## ధ్వజస్తంభం ప్రతిష్ట సందర్భంగా అన్నదానం



మధిర, ప్రజాపాలన ప్రతినిధి :మడుపల్లిలో జరిగిన రామాలయం ధ్వజస్తంభం ప్రతిష్ట సందర్భంగా అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన చలువాది ఆదెయ్య కుమారులు రామకృష్ణ , చెరుకూరి వెంకటేశ్వరరావు . ఈ సందర్భంగా మడుపల్లి అభివృద్ధి కొరకు ఇప్పటికే త్రాగునీరు సాగునీరు కోసం ముప్పై లక్షల రూపాయలతో బోర్లు, మోటర్లు, పైపులైన్లు ఏర్పాటు చేసి గ్రామ ప్రజల అవసరాలు తీర్చటంతోపాటు రామాలయం వద్ద మరియు జగన్మోహన్ రెడ్డి ఇంటివద్ద జరిగిన అన్నదానం కార్యక్రమానికి సహకరించిన చలువాది ఆదెయ్య కుమారులు రామకృష్ణ గారి కుటుంబాన్ని సన్మానించిన ఆలయం ఛైర్మన్ జల్లా కృష్ణారావు , శివాలయం ఛైర్మన్ వేల్పుల శ్రీనివాసరావు . ఈ కార్యక్రమంలో చలువాది ఆదెయ్య చారిటబుల్ ట్రస్ట్ మడుపల్లి అధ్యక్షులు బుజ్జన్న తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కామ్రేడ్ బడ్డు నర్సింహ మొదటి వర్ధంతి వేడుకలు



ఇబ్రహీంపట్నం మార్చి 8 ప్రజాపాలన ప్రతినిధి:ఆదివారం రోజు ఆరుట్ల గ్రామంలో నిర్వహించడం జరిగింది. సీపీఎం జిల్లా నాయకుడిగా, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి గా, డి వై ఎఫ్ ఐ,పి ఎన్ ఎం సి ఐ టి యు తదితర సంఘాల్లో జిల్లా స్థాయిలో పనిచేసిన కామ్రేడ్ బడ్డు నర్సింహ గత సంవత్సరం కరోన వల్ల చనిపోవడం జరిగింది. పోరాటాల పురిటీ గడ్డ ఆరుట్ల లో నిరుపేద కుటుంబం లో పుట్టి, అనేక ఉద్యమాలలో పాల్గొని, అనేక కేసులు ఎదుర్కొని, ప్రజల కోసం, కార్మికుల కోసం నిరంతరం పనిచేస్తూ కరోన మహమ్మారి వల్ల మరణించడం జరిగింది. పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పుల్లగాళ్ల గోపాల్, మండల కమిటి సభ్యులు మార బుగ్గరాములు,నూకం రవి, శాఖ కార్యదర్శులు సాతిరి సత్యం, చిందం కృష్ణ, పి ఎన్ ఎం నాయకులు గణేష్, జోగు నర్సింహ, బూర పరేశ్, చెరుకు రాంచెంద్రయ్య,బుగ్గయ్య, ప్రవీణ్, శేఖర్, గణేష్, మహేష్, ప్రసాద్, ముకేష్, సుదర్శన్,వినోద్, అంజయ్య, వెంకటయ్య, పాల్గొన్నారు.

## టెట్ మోడల్ పేపర్ పరీక్ష నిర్వహణలో టి పి టి ఎఫ్ కృషి అభినందనీయం

### అదనపు జిల్లా కలెక్టర్ జీ.వి శ్యామ్ ప్రసాద్ లాల్

కరీంనగర్,మే 7 ప్రజాపాలన ప్రతినిధి :పోటీ పరీక్షల కోసం ప్రిపేర్ అవుతున్న అందరు కూడా మొదట మానసిక ఒత్తిడి నుండి బయట పడి లక్ష్యం వైపు మాత్రమే గురిపెట్టి దానికి అనుగుణమైన ప్రణాళికను రూపొందించుకుని ముందుకు సాగాలని కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ జీ.వి శ్యామ్ లాల్ ప్రసాద్ పిలుపు నిచ్చారు. ప్రతి అభ్యర్థి ఈ అవకాశాన్ని వినియోగించుకొని విజయం సాధించాలని కోరారు.శనివారం నాడు టి.ఫి.టీ.ఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో టి.పి.టీ.ఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పోరెడ్డి దమోధర్ రెడ్డి అధ్యక్షతన శ్రీ వికాస్ అకాడమీ వారి సౌజన్యంతో టెట్ మోడల్ టెస్ట్ కరీంనగర్ లోని ఓ గార్డెనే లో 9-00 నుండి 12. గంటల వరకు నిర్వహించిన మోడల్ పరీక్షకుకేంద్రాన్కి ఆయన హజరయ్యారు. ఈ సందర్భంగా జీవి శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ ప్రభుత్వం 317 జీవో ద్వారా స్థానికులకు 95 శాతం ఉద్యోగాలలో అవకాశం కల్పించిందనిఅది అనుభవించే మొదటి బ్యాచ్ మీది కావడం ఎంతో ఆభినందనీయమని కొనియాడారు .ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు విజయాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. ఇంతటి చక్కటి ప్రోగ్రాం ను రూపొందించి నిర్వహించిన టి. పి. టి. ఎ .ఫ్ జిల్లా శాఖను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాధికారి సి హెచ్. వి .ఎస్ జనార్దన్ రావు మాట్లాడుతూ.. టి పి టి ఎఫ్ రూపొందించిన ఈ చక్కటి అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకొని తమ సామర్థ్యాన్ని పరీక్షించుకుని మెరుగైన ఫలితాల కోసం కృషి చేసి అందరూ ఉపాధ్యాయులు గా విజయం సాధించాలని కోరారు. టి. పి .టి. ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్ గారు మాట్లాడుతూ .. 1998 నుండి టి. పి. టి .ఎఫ్ ఆధ్వర్యంలో డీఎస్సీ మోడల్ టెస్టులు నిర్వహిస్తూ అభ్యర్థులకు ఎంతగానో ఉపయోగపడింది అని కొనియాడారు. తెలంగాణ మొత్తం లో ఇంత పెద్ద ఎత్తున మోడల్ టెట్ పరీక్ష నిర్వహించడం ఇదే మొదటిసారి అన్నారు. తెలంగాణలో ఖాళీగా ఉన్నటువంటి 22 వేల పైచిలుకు ఉన్న టీచర్ పోస్టు ల ఖాళీలు వెంటనే ప్రకటించి డీఎస్సీని కూడా నిర్వహించాలని డిమాండ్ చేశారు. అభ్యర్థులు మొక్కవోని ధైర్యంతో తమ లక్ష్యాన్ని సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టి.పి.టి.ఎఫ్ అదనపు ప్రధాన కార్యదర్శి నన్నే భోయిన తిరుపతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కిషన్రావు రాష్ట్ర కార్యదర్శి మాడుగుల రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. చంద్రశేఖర్ రావు. జిల్లా కార్యవర్గం రామచంద్రారెడ్డి , శ్రీనివాస్, బాలయ్య, టి. రాజయ్య,.బి. సంధ్య రాణి, జానకీదేవి, టి పి టి ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బి. పర్ష రాములు చైర్మన్ వెంకటేశ్వర్లు గారు మరియు 800 మంది అభ్యర్థులు పాల్గొన్నారు.

## ఎంపీ ధర్మపురి అరవింద్ సంక్షేమ నిధి నుంచి కార్యకర్తలకు అందజేత



ఇబ్రహీంపట్నం, మే 08( ప్రజా పాలన ప్రతినిధి ): మండలంలోని ములరాంపూర్ గ్రామంలో బీజేపీ కార్యకర్త పందిరి సురేష్ ఇటీవల చనిపోయిన విషయం తెలిసిందే వారి కుటుంబానికి శనివారం రాత్రి నిజామాబాద్ బీజేపీ పార్టీ కార్యాలయంలో మనప్రియతమ నాయకుడు ఎంపీ అరవిందన్న తన ధర్మపురి అరవింద్ ఫౌండేషన్ కార్యకర్తల సంక్షేమ నిది నుండి పందిరి సురేష్ కుటుంబానికి 150,000 రూపాయల చెక్కును అందివ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు బట్టు జకరయ్య మాట్లాడుతూ కార్యకర్తలను కరివేపాకులా వాడుకొని వదిలివేసే ఈ రోజుల్లో మాట ఇచ్చిన ప్రకారం కార్యకర్తలను కార్యకర్తల కుటుంబాలను మరియు చిన్న పిల్లలను. ఆదుకుంటున్న మన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవిందన్న చాలా గొప్పవ్యక్తి అని కొనియాడారు ఇబ్రహీంపట్నం మండల పార్టీ శాఖ తరపున ధన్యవాదములు తెలిపారు మరియు దానికి సహకరించిన కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ జె ఎన్ వెంకట్ బీజేపీ ఇబ్రహీంపట్నం మండల పార్టీ తరపున ధన్యవాదములు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సుంచు రణదీర్ జిల్లా దళిత మోర్చా ప్రదాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్ మాజీ జడ్పీటీసీ జంగిలి సునీత తదితరులు పాల్గొన్నారు.

## అసదుద్దీన్ ను కలిసిన ఎమ్ ఐ ఎం బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు ఎండి ఇమ్రోజ్



బెల్లంపల్లి మే 8 ప్రజా పాలన ప్రతినిధి:ఎం ఐ ఎం జాతీయ అధ్యక్షుడు బారిస్టర్ అసద్ ఉద్దీన్ ఓవైసీ ని బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు ఎండి ఇమ్రోజ్ హైదరాబాద్లో ని దారుసలాం లో ఆదివారం కలవడం జరిగిందనీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల మరియు బెల్లంపల్లి పట్టణాలోని పలు సమస్యల పై చర్చించడం జరిగిందని వాటికి ఆయన సానుకూలంగా స్పందించి, కార్యక్రమాల అమలుకు దోహదపడతామని చెప్పినట్లు ఆయన తెలిపారు.

## నాగరాజు హత్య నిందితులను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా, విచారణ జరిపించి వెంటనే ఉరితీయాలి


### మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షులు చిలుక రాజనర్సు డిమాండ్



బెల్లంపల్లి మే 8 ప్రజా పాలన ప్రతినిధి: కులాంతర వివాహం చేసుకున్న దళితుడైన నాగరాజును అత్యంత కిరాతకంగా హత్య చేసిన నిందితులను, పట్టుకొని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపించి వెంటనే ఉరి తీయాలని మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షులు చిలుక రాజనర్సు ఆదివారం డిమాండ్ చేశారు.నాగరాజు హత్యను నిరసిస్తూ స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి శ్రద్ధాంజలి ఘటించారు, అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశంలో పరువు హత్యల పరంపర కొనసాగుతుందనీ, కులాంతర వివాహం చేసుకున్నాడని హత్య చేయటం అత్యంత కిరాతకమైన చర్యగా భావిస్తున్నామని అన్నారు, కులాంతర వివాహాలను ప్రోత్సహించాల్సిన కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు మెతక వైఖరి అవలంబించడం వల్లనే ఇలాంటి పరువు హత్యలు జరుగుతున్నాయని, ఇప్పటికె _నా కులాంతర వివాహాలు చేసుకున్న వారికి లైసెన్సు ఆయుధాలను కల్పించి, వారికి రక్షణగా కల్పించాలని, ఆయన డిమాండ్ చేశారు.నాగరాజు హత్య నిందితులను వెంటనే పట్టుకొని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ చేపట్టి దోషులను ఉరి తీయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో చిలుక రాజనర్సు కోళ్ల రమేష్, ఆకునూరి రాజకుమార్, ఇడిగిరాల ప్రసాద్, అంబాల రాజ్ కుమార్ కంపల్లి నాగరాజు, కం పెల్లి సతీష్, తోటపల్లి శ్రావన్ కుమార్, చొప్పదండి శ్రీనివాస్, లక్ష్మణ్, శంకర్, కడపాక రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## అక్రమ నిర్మాణాలను కూల్చి వేయండి

### కన్నాల సర్పంచ్, వార్డు సభ్యులకు నోటీసులు జారీచేసిన డి ఎల్ పి ఓ



Office of the
Divisional Panchayat Officer,
Bellampally
Dated: 02.05.2022

Rc.No. 15/A1.Pts/2022.

NOTICE

Sub:- PR & RD Dept – Mancherial Dist – Bellampally mandal – Kannala Gram Panchayat – Complaints of illegal constructions in Unauthorized Layouts – received – Enquiry is under process – Directions to GP to stop ongoing constructions until further orders from higher authorities – Directions issued – Reg.

Ref:- 1) Complaint filed by M.Anitha, Ex-Sarpanch Kannala, before Dist. Collector, Mancherial, Dated: 23.03.2022.
2) DPO Mancherial, Memo No. 77/A1.Pts/2022, Dated: 28.03.2022.
3) Visit of the DLPO Bellampally to GP Kannala & Tirumala Hills Layout on 29.03.2022.

-o0o-

With reference to the above, the Sarpanch of Kannala Gram Panchayat in Bellampally mandal is hereby informed that, through the reference 1st cited a complaint has been received about the illegal constructions being built in unauthorized Tirumala Hills venture of Kannala Gram Panchayat. Accordingly the undersigned has visited the spot on 29.03.2022 and issued directions to Sarpanch and Gram Panchayat body to stop the constructions immediately by causing necessary action. It was also directed GP to stop issuing NOCs for electricity meters until further clarifications are issued.

In the meanwhile it has come to the notice of the undersigned that, inspite of very clear instructions from the undersigned, the GP has failed to stop the constructions. It is also noticed that the Sarpanch is not taking any action to curb the illegal constructions which is resulting in very embarrassing situation. It is pertinent to mention herewith that, as per section 114 (8) and 113(10) of TPR Act 2018, the entire Gram Panchayat body is liable for dissolution, if failed to curtail illegal buildings & illegal layouts.

Therefore, the Sarpanch of Gram Panchayat Kannala, with the assistance of entire GP body shall take immediate action to stop illegal constructions in above venture of Kannala Gram Panchayat. Failing to adhere to the directions will result in reporting the matter to higher authorities for taking further action as per provisions of Telangana Panchayat Raj Act, 2018.

Divisional Panchayat Officer,
Bellampally.

To
Smt. Jillapelly Swarupa, Sarpanch, GP Kannala, Mdl: Bellampally
All the members of Gram Panchayat, GP Kannala ( through Sarpanch)
Copy to Panchayat Secretary, GP Kannala
Copy to Mandal Panchayat officer, Bellampally

బెల్లంపల్లి మే 8 ప్రజా పాలన ప్రతినిధి:బెల్లంపల్లి మండల కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను వెంటనే కూల్చి వేయాల్సిందిగా కన్నాల సర్పంచ్ జిల్లపల్లి స్వరూపకు, వార్డు సభ్యులకు, పంచాయతీ కార్యదర్శి కి, ఎంపీవోలకు శనివారం జిల్లా పంచాయతీ అధికారి ఫణింద్రరావు నోటీసులు జారీచేశారు. పంచాయతీ పరిధిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా పాలకవర్గం. పంచాయతీ అధికారులు పట్టించుకోవడంమార్చి 29నమాజీ సర్పంచ్ మంద అనిత, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా. దీనిపై విచారణ చేపట్టిన ఉన్నతాధికారులు, అక్రమ నిర్మాణాలు వాస్తవమేనని తేలిందని, డీఎల్పీవో ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అనుమతి లేకుండా చేపట్టిన నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని వారికి పంపించిన నోటీసుల్లో ఆదేశించారు.

## నాటు సారా తయారీ కేంద్రం పై పోలీసుల దాడి

కరీంనగర్,మే 8. ప్రజాపాలన క్రైమ్ :కరీంనగర్ జిల్లా కేంద్రంలో గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా తయారు చేస్తున్న స్థావరం పై పోలీసులు ఆదివారం దాడులు చేసి బట్టబయలు చేశారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వెనకాల ఏసీపి కార్యాలయం సమీపంలోని కూరగాయలు విక్రయిస్తున్న స్థలంలో గుడిసేలో నివసిస్తున్నా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రాంతానికి త ఉప్పు రాజు అనే వ్యక్తి గత కొదేది రోజులుగా నాటు సారా తయారు చేసి విక్రయిస్తున్నాడు.పక్కసమాచారం తెలుసుకున్న పోలీసులు ఒక్కసారిగా దాడులు నిర్వహించి సారా తయారి కేంద్రాన్ని ధ్వంసం చేశారు.ఇందులో పటిక,బెల్లంతో పాటు 50 లీటర్ల లారా పాకెట్స్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఆరోగ్యం పాడు చేసే మత్తు పదార్థాలు ఎవరు తయారు చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## అర్హులైన వికలాంగులకు సంక్షేమ పథకాలు అందజేయాలి



మంచిర్యాల టౌన్, మే 08, ప్రజాపాలన : అర్హులైన వికలాంగులకు సంక్షేమ పథకాలు అందజేయాలని ఆదివారం రోజు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మంచిర్యాల జిల్లా కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎమ్. అడివయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న 3.51 లక్షల ఆసరా పింఛన్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు, అసెంబ్లీ సమావేశాల్లో ఏప్రిల్ నుండి కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు, ప్రతి నెల 5వ తేదీ లోపు పెన్షన్లు చెల్లించాలని అన్నారు. ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్రూం ఇల్లల్లో 5 శాతం వికలాంగులకు కేటాయింపు చేయాలని ప్రభుత్వం విడుదల చేసిన జీవోను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.పల్లె పట్టణ ప్రకృతివనలలో వికలాంగులకు ఉపాధి కల్పించాలని, పట్టణ ప్రాంతాల్లో ఉన్న వికలాంగుల కోసం ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టాలని, ప్రభుత్వ కార్యాలయాలు సామూహిక ప్రాంతాలు అన్నింటిలో ర్యాంపులు నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కసర్లరాజాలింగు,తుడుంరాజలింగు,ఏ.మధు పాల్గొన్నారు.

# వైయస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో అంబులెన్స్ వితరణ



మధిర మే 8 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడుసమాజానికి విలువలతో కూడిన రాజకీయ సేవలు ఎంతో అవసరం.సీనియర్ వైద్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాధంవైఎస్ రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తితోనే ప్రజలకు సేవా కార్యక్రమాలు.కిషోర్ కుమార్ దొంతమాల కే కే డి ఫౌండేషన్ ద్వారా మధిర ఆర్కే ఫౌండేషన్ కి అంబులెన్స్ వితరణ.మధిర ప్రజలకు ఉచితంగా అంబులెన్స్ సేవలు అందించేందుకు వైయస్సార్ తెలంగాణ పార్టీ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ కిషోర్ కుమార్ దొంతమాల కే కే డి మధిర ఆర్కే ఫౌండేషన్ కి అంబులెన్స్ అందించారు.సీనియర్ వైద్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాధం చేతుల మీదుగా ఆర్కే ఫౌండేషన్ వ్యవస్థాపకులు దోర్నాల రామకృష్ణకి కే కే కెడి అంబులెన్స్ తాళాలు అందించారు.ఈ రోజు వైరా రోడ్డులోని ఇండియన్ ఆయిల్ బంక్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ రామనాధం మాట్లాడుతూ విలువలతో కూడిన రాజకీయ సేవలు సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. మధిర ప్రజల మీద అభిమానంతో వారికి సేవ చేసేందుకు వైఎస్ఆర్తెలంగాణ పార్టీ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ కిషోర్ కుమార్ ఉచితంగా అంబులెన్స్ అందించటం గొప్పవిషయమని కొనియాడారు.%ఎఎస% చేస్తున్న సేవా కార్యక్రమాలును వైద్యులు డాక్టర్కోటరాంబాబు అభినందించారు.కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఆనాడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి తెలుగు రాష్ట్రాల ప్రజలకు 108,ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించారని గుర్తుచేశారు.ఆ స్ఫూర్తితోనే ఆయన కూతురు షర్మిల స్థాపించిన వైయస్సార్తెలంగాణ పార్టీ ద్వారా మధిర ప్రజలకు కేక్ డి ఫౌండేషన్ తో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మధిరలో ఆర్కే ఫౌండేషన్ స్థాపించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న దోర్నాల రామకృష్ణ దంపతులను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమా వేణు గోపాలరావుసూరి, తెలంగాణ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ మద్దెల ప్రసాద్,మైనార్టీ సంఘం జిల్లా కన్వీనక్మస్తాన్వాషా,వ ఋగిగొండ, చింతకాని,బోనకల్ మండల అధ్యక్షులు సామినేని రవి,వాకా వీరారెడ్డి,ఇరుగు జ్ఞానేశ్ మైనార్టీ నాయకులు షేక్ ఇస్మాయిల్ కార్యకర్తలు కలకా వెంకట్రావు, రాజేష్,సురేష్,బన్ని, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, మే8 (ప్రజాపాలన ప్రతినిధి): టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో రామంతాపూర్ విశాల్ మార్ట్ ఎదురుగా నెలకొన్న శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, బద్దం భాస్కర్ రెడ్డి, దన్ పాల్ రెడ్డి ,గంగిడి కృష్ణారెడ్డి, కాసం మైపాల్ రెడ్డి, సుడుగు మహేందర్ రెడ్డి, రేపాక కుమారస్వామి, సర్వ బాబు యాదవ్, ఎండి ముస్తఫా, పిట్టల నరేష్, పల్లే నర్సింగరావు , దయాకర్ రెడ్డి ,సూరం శంకర్, జెసిబి రాజు, డాన్ శీను, నంది కంటి శివ ,రఫిక్, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పర్సాపూర్ సర్పంచ్ సయ్యద్ అంజద్ జన్మదిన వేడుకలు



ప్రజాపాలన, కొడంగల్, మే 8: కొడంగల్ మండల పరిధిలోని పర్సాపూర్ సర్పంచ్ సయ్యద్ అంజద్ జన్మదిన వేడుకలను ఆదివారం కొడంగల్ లో ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్లు టీ.సాయిలు, బి.పకీ రప్ప, రాములు, ఫయిమొద్దీన్, శివకుమార్ , మున్సిపల్ కౌన్సిలర్ మధుసూధన్ యాదవ్, పీఏ సీఎస్ డైరెక్టర్ దత్తు రెడ్డి , డాక్టర్ నవాజ్, అలీయూసుఫ్, టీఆర్ఎస్ తాలూకా మహిళా అధ్యక్షురాలు అన్నా బాయి, బాల్రాజ్ , హన్మంతు, శ్రీను, హకీం తదితరులు సర్పంచ్ సయ్యద్ అంజద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు వద్ద భద్రత ఏర్పాటు చేయాలని వినతి పత్రం



ఇబ్రహీంపట్నం మార్చి తేది 8 ప్రజాపాలన ప్రతినిధి:ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు వద్ద ఉన్న పలు సమస్యలపై ఏబీవీపీ వీరపట్నం శాఖ ఆధ్వర్యంలో ఎస్.ఐ అరుణ్ కుమార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈసందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ.ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో తరచుగా నీటిలో దూకి ఆత్మహత్యలు మరియు ఇతర ప్రదేశాల్లో చంపి ఈ యొక్క చెరువులో మృతదేహాలను వేయడం జరుగుతుంది.కావున ఇబ్రహీంపట్నం పోలీస్ శాఖ వారు ప్రత్యేకంగా చెరువు చుట్టుప్రక్కల గస్తీ నిర్వహించాలని కోరుకుంటున్నాము.అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,మరియు మున్సిపాలిటీ శాఖ వారు చెరువు యొక్క ప్రాంతంలో సూచిక బోర్డులు పెట్టగలని.నిత్యము చెరువులో చేపలు వేటకు చాలా మంది వెళ్లడం జరుగుతుంది,అక్కడ త్రుటిలో జారి పడే అవకాశం ఉంది.చెరువులో నీటి అంతర్భాగంలో పెద్దపెద్ద సర్కార్ కంప చెట్లు ఉన్నాయి కావున నీటిలో వాహనాలను కడగుతున్నటువంటి వారిని ఎవరిని లోపలికి అనుమతులు లేకుండా చర్యలు తీసుకోగలరు.ప్రత్యేకించి తూము వద్ద అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి.కావున వీటన్నిటి పై చర్యలు తీసుకోవాలని ఇబ్రహీంపట్నం ఎబివిపి ద్వారా తెలియజేస్తున్నాము. ఈకార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంబాలపల్లి.శశిధర్ రెడ్డి,గ్రేటర్ హైదరాబాద్ జాయింట్ సెక్రటరీ వంగ.సంజీవ రెడ్డి,విభాగ్ ఎస్ ఎఫ్ డికన్వీనర్ దుసరి.సందీప్,సోషల్ మీడియా కన్వీనర్ మేలారం.పవన్,నగర ఉపాధ్యక్షులు ముదిగొండ.సాయి తేజ,సంయుక్త కార్యదర్శి తోర్రమామిడి.సంతోష్, ఎస్ ఎఫ్ ఎస్ కన్వీనర్ ముత్యాల.సాయి చందు,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పేద మహిళా కుటింబీకులకు బియ్యం



మధిర 8 ప్రజా పాలనా ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడుపంపిణిలిట్టణంలో అజాద్ రోడ్డు నందు ప్రముఖ సామాజిక సేవకుడు మధిర ఆశ మిత్ర లంకా కొండయ్య ఆధ్వర్యంలో దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధ పడుతున్న ఎర్రుపాలెం మండలం ఒక గ్రామ నివాసి కుటింభికులుకు మరియు మధిర మండలం ఒక గ్రామ నివాసి కుటింభీకులకు వీరి దయనీయ పరిస్థితి కొండయ్య వివరించగా మానవతా దృక్పథంతో స్పందించిన మానవతావాది దయా హృదయులు సీనియర్ జర్నలిస్ట్ శ్రీ మక్కెన నాగేశ్వరావు గారు వారి తల్లి గారు ఐన లేటు మక్కెన కమలమ్మ పేరు మీదుగా అర క్వింటాలు బియ్యం దుస్తులు వితరణ చేయగా వాటిని లంకా కొండయ్య ఆదివారం సాయంత్రం తన గృహంలో పంపిణి చేసినారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరు పేదలను,ఆపదలో ఉన్న వారిని అదుకొనుటకు దయాహృదయలు ముందుకు రావాలని సూచించినారు. ఈ సహాయం అందించిన దాతకు కొండయ్య హృదయ పూర్వక అభినందనలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు పండు, గోపి, శ్యామ్, కరుణ పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - | మయూర్ సెంటర్ | - | 9160400339 |
| మాలేదు నరేందర్ | - | ఖమ్మం రూరల్ | - | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | - | ఖమ్మం టౌన్ | - | 9948327333 |
| కోన.నరసింహారావు | - | మధిర రూరల్ | - | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| సాయికృష్ణ | - | వైరా | - | 9951486635 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9848236015 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | - | కొడంగల్ | - | 9666027635 |
| టి.సురేష్ చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |


## మహిళల స్వయం ఉపాధికి తోడ్పడాలి

**అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్**

**40 మంది పేద మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ**

కరీంనగర్,మే 8 ప్రజాపాలన ప్రతినిధి :మహిళల ఆర్దికాభివద్ది సాధించడానికై స్వయం ఉపాధికి మరిన్ని స్వచ్ఛంధ సంస్థలు ముందుకు రావాలని కరీంనగర్ అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ కోరారు. ఆదివారం కరీంనగర్ లోని భగత్ నగర్ లో అనన్య హైట్స్ ఆవరణలో రోటరీ క్లబ్ కరీంనగర్, ఎలగందుల ఫోర్ట్, చేతన ఫౌండేషన్ (అమెరికా) వారి సంయుక్త ఆద్వర్యంలో మాత దినోత్సవం సంధర్బంగా పేద మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ పట్నం వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ మాట్లాడుతూ పేద ప్రజలకు రోటరీ స్వచ్ఛంధ సంస్థ చేస్తున్న సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. మగవారికీ మహిళలకు ఖర్చు విషయంలో తేడాలుంటాయని, ఇంట్లో బార్య సంపాదిస్తే పూర్తిగా ఇంటి అవసరాలకే వినియోగిస్తుందని చెప్పారు. రోటరీ మాజీ గవర్నర్ హన్మంతరెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా రోటరీ క్లబ్ సేవలు విస్తరించి ఉన్నాయన్నారు. మహిళలకు ఆర్ధికంగా దోహదం చేసేందుకు కుట్టుమిషన్ల పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎర్రం రాజిరెడ్డిని గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో రోటరీ సబ్యులు అంబటి జోజిరెడ్డి, రామలింగేశ్వర్ రెడ్డి, సంజీవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శంకరయ్య, రమేశ్ రావు, అంజని ప్రసాద్ ఎలగందుల ఫోర్ట్ అధ్యక్ష కార్యదర్శులు సాయి మణిదీప్, రవీందర్ రెడ్డి, చేతన ఫౌండేషన్ సబ్యులు వైద్యనాథ్, వెనిగెళ్ల వెంకటేశ్వర్ రావు, తాతా సురేష్, ఎ.శ్రీనివాస్, రశీద్, తదితరులున్నారు.

## పర్యాటకానికి పెరుగుతున్న ఆదరణ: అబ్దుల్ సత్తార్



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి ) :కరోనా మహమ్మారి ఉధ్ధృతి అనంతరం ఇప్పుడిప్పుడే పర్యాటక రంగానికి ఆదరణ పెరుగుతుందని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్ లో ఏర్పాటుచేసిన థామస్ కుక్ శాఖను థామస్ కుక్ ఏపీ తెలంగాణ రీజనల్ మేనేజర్ అబ్దుల్ సత్తార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్తార్ మాట్లాడుతూ యూరప్ తో పాటు ఇతర దేశాలకు వెళ్లే వారి సంఖ్య క్రమంగా పెరుగుతుందని అన్నారు. వేసవి మండిపోతున్న వేళ యూరప్ ఖండంలోని పలు దేశాలకు వెళ్లేందుకు సుముఖత చూపుతున్న ప్రయాణికులకు తమ సంస్థ తరఫున సహాయ సహకారాలు అందిస్తున్నామని చెప్పారు. ప్రపంచంలోని ఏ దేశానికి వెళ్లాలనుకునే వారైనా తమ సంస్థను సంప్రదిస్తే టూర్ ప్యాకేజీ లలో సహకరిస్తామని చెప్పారు.

## అమ్మ ఒడి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం




బెల్లంపల్లి. మే 8 ప్రజా పాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి పట్టణం లోని అమ్మఒడి ఎన్ జి ఒ, అన్నదాత ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో బెల్లంపల్లిలో ప్రతి ఆదివారం నిర్విరామంగా కొనసాగుతున్న అన్న దాన కార్యక్రమం ఈ రోజు కూడా కొనసాగిందని, బెల్లంపల్లి బ్రాంచ్ మేనేజర్ హనుమాన్ల మధుకర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబెల్లంపల్లిలో 2020 న ప్రారంభించబడిన అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్ట్ బ్రాంచి మరియు టెక్నో డాన్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఇప్పటివరకు నిర్విరామంగా కొనసాగుతుందని, అన్నం లేక అలమటించే ఎందరికో ఆకలి తీరుస్తూ, బెల్లంపల్లి పట్టణంలో వరకు 120 వ సారి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈరోజు ఐబి తాండూర్ వాస్తవ్యులు అభినవ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ స్వర్గీయ కాసనగొట్టు సుగుణకర్ గారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అభినవ సంతోష్ కుమార్, మరియు వారి కుటుంబ సభ్యులు మాతృ దినోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని , అన్నదాన కార్యక్రమము లో బెల్లంపల్లి సీనియర్ జర్నలిస్ట్ షకీల-షఫీ దంపతుల 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి కుమారుడు రిషప్ రోషన్ (సిజ్జు)చే పండ్ల పంపిణీ చేయడం జరిగిందని, బెల్లంపల్లి పట్టణంలో కాంట చౌరస్తాలో, పల్లేటూరి బస్టాండ్ నందు, యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు,బాటసారులకు 200 మందికి పైగా, పెరుగుఅన్నంతో అన్నదానం చేయడం జరిగిందని తెలిపారు.ఈ రోజు అన్నదాన కార్యక్రమం నకు సహకరించిన దాతలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు అభినవ సంతోష్ కుమార్, షకిల,షఫీ, రిషఫ్ రోషన్, సిజ్జు అమ్మఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ, హనుమండ్ల అమూల్య,నారాయణ, రొడ్డ హరీష్,గన్నెవరం తిరుమల చారి, బియ్యాల ఉపేందర్,చెందుపట్ల సందిప్,నాగుల ప్రక్యాత్, దొమల అభిరామ్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను అందించిన ఎమ్మెల్యే



బెల్లంపల్లి మే 8 ప్రజా పాలన ప్రతినిది: బెల్లంపల్లి నియోజకవర్గం లోని కన్నెపల్లి మండలానికి చెందిన 19 మంది లబ్ధిదారులకు పంతొమ్మిది లక్షల రెండు వేల రెండు వందల నాలుగు రూపాయల కళ్యాణలక్ష్మి చెక్కులను ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయం లబ్ధిదారులకు అందచేసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య .ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ టి, సత్యనారాయణ , మండల ఎంపీటీసీలు, సర్పంచ్ లు, బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేత , వైస్ చైర్మన్ బి, సుదర్శన్, ప్రమీల గౌడ్, శ్రీధర్, ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షుడు మహేష్ గౌడ్ , నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## ధర్మపురి పయనం

***ధర్మపురి ఒక చారిత్రక ప్రదేశం:***

ధర్మపురి ఒక పుణ్యక్షేత్రం. జైన, బౌద్ధాలకు శతాబ్దాలు తరబడి ే ఽ ం ( ద ౕ ం ∩ ా ఉండి. కాలక్రమంలో సంప్రదాయిక శైవ, వైష్ణవ మతాల కేంద్రంగా పరిఢవిల్లింది. ఔరంగజేబు దండయాత్రల కాలంలో ధర్మపురిలోని లక్ష్మీనరసింహస్వామి విగ్రహారాధన తొలగించడం జరిగింది. తర్వాత కొత్త నరసింహస్వామి గుడి కట్టడం జరిగింది. ధర్మపురి గోదావరి తీరాన వెలిసిన పుణ్యక్షేత్రం. "అప్పిచ్చువాడు వైద్యుడు, ఎప్పుడు ఎడతెగకపారు ఏరును" అని అలాంటి ఊరులో ఉండాలని సుమతి శతకకర్త అభిప్రాయపడ్డట్టుగానే వేల యేళ్ళుగా గోదావరి నదీ తీరాన వెలిసిన ధర్మపురి సుస్థిర జీవనానికి అనేక భావాలకు, పరిణామాలకు, భావ సంఘర్షణలకు, మతాల పరిణామాలకు కేంద్రంగా కొనసాగింది. ధర్మపురి అంచునగల గోదావరిలో ధర్మగుండం, యమగుండం, సత్యవతి గుండం, బ్రహ్మగుండం వంటి పేర్లతో నదిలో అనేక ఒరవడులు, సుడిగుండాలు.

***కరీంనగర్ జిల్లాలోని చారిత్రక ప్రదేశాలు:***

ధర్మపురిలాగే మంథని కూడా గోదావరి ఒడ్డున కాళేశ్వరం పెనుగంగా గోదావరి త్రివేణి సంగమంగా అనేక జైన, బౌద్ధ, శైవ, వైష్ణవ మతాల పరిణామాల కూడలిగా కొనసాగుతూ వచ్చింది. వేములవాడ పుణ్యక్షేత్రం జైన మతం నుండి కాలక్రమంలో చాళుక్య కాకతీయుల కాలంలో జైన బసదులు, గుడులు శైవాలయాలుగా రూపుదిద్దుకున్న కాలం. రామగిరి ఖిల్లాలో రాజులు ఏలిన కాలం. కొండగట్టు ఆంజనేయ స్వామి కొండలమీద పూజలు అందుకున్న కాలం. చారిత్రక ప్రసిద్ధి పొందిన నాగమ్మ ఆరవెల్లిలో తన పేరిట గుడి వెలిసిన క్రమం.

ఇలా ఎలుగందుల, మొలంగూరు, పొలాస రాజ్యాలు కాలక్రమంలో గ్రామాలుగా మారిన పరిణామం. కరీంనగర్, జగిత్యాల, హుజూరాబాద్, కోరుట్ల, మెట్‌పల్లి వంటి ప్రాంతాలు కొత్తగా ఎదుగుతున్న కాలం. కాగితం చేత్తో తయారుచేసే పరిశ్రమ కోరుట్లలో విరజిల్లిన కాలం. ధర్మపురి చుట్టూతా గ్రామాల్లో అనేక దొరల గడీలు వెలిసిన కాలం. దుర్మార్గాలకు, కేంద్రాలుగా మారి, దొరలు ఆధునిక జీవితంలోకి మలుపు తిరుగుతున్న కాలం. ఇంకా అప్పుడు 1970–74లలో దొరలు ఊళ్ళల్లోంచి పారిపోయే దశ రాలేదు. ఆయా గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల వల్ల సర్పంచులుగా దొరలను కాదని, యువతరం పోటీ చేయడం, గెలవడం జరుగుతూ వచ్చింది. 1971లో పాకిస్థాన్‌తో ఇండియాకు తిరిగి యుద్ధం మొలైంది. పాకిస్థాన్ నుంచి తూర్పు బెంగాల్‌ను విడగొట్టి బంగ్లాదేశ్‌గా నామకరణం చేసి ఇండియా ఒక గొప్ప గుర్తింపునిచ్చింది. యుద్ధభారం తట్టుకోవడానికి కేంద్రం అనేక సరుకుల మీద అదనపు సెస్సు విధించింది. 12 పైసలు ఉండే దినపత్రికమీద రెండు పైసలు సెస్సు వసూలు చేశారు. అప్పటికి ఈనాడు దినపత్రిక పుట్టలేదు. ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి విజయవాడ నుండి మాత్రమే వెలువడుతుండేవి. ఆంధ్రభూమి, డెక్కన్ క్రానికల్ సికింద్రాబాద్ నుంచి వస్తుండేవి. ధర్మపురిలో పత్రికలను చదివే అలవాటు నేనే చేశానని యువతరం ఇప్పటికీ అంటుంటారు. పోచంపాడు పనులకోసం ప్రభుత్వ ఉద్యోగులు, యూనియన్లు ధర్మపురి క్యాంపు ఏర్పాటు కావడం వల్ల పత్రికల అవసరం పెరిగింది. అలా సర్క్యులేషన్ పెరిగింది. గ్రామీణ ప్రాంతాలకు పోస్టల్ రన్నర్ ద్వారా అనేక గ్రామాలకు పత్రికలను పంపడం జరిగింది.

***శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పనులు 1967-74:***

అప్పుడే పోచంపాడు (శ్రీరాంసాగర్) ప్రాజెక్టు మెయిన్ కెనాల్ తొవ్వకంలో భాగంగా డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ కూడా తొవ్వుతున్న క్రమంలో జగిత్యాలలోనే ధరూర్ క్యాంపు మెయిన్ ఆఫీస్‌తోపాటు ధర్మపురిలో ప్రాజెక్టు ఇంజనీర్ల క్యాంపు కార్యాలయంతో పాలమూరు తదితర లేబర్ ధర్మపురిలో ఒక కొత్త ప్రవాహం, ఒక కొత్త కదలిక. ప్రాజెక్టు పనుల ద్వారా ఉద్యోగుల జీతభత్యాల ద్వారా ధర్మపురిలో ధన ప్రవాహం, కొత్త వ్యాపారాలు, కొత్త హోటళ్ళు, కొత్త ఆలోచనలు, కొత్త స్నేహాలు వేగవంతమవుతున్న కాలం.

**(మిగతాభాగం రేపటి సంచికలో..)**

# టెట్ మోడల్ పేపర్ పరీక్ష నిర్వహణలో టి పి టి ఎఫ్ కృషి అభినందనీయం

## అదనపు జిల్లా కలెక్టర్ జీ.వి శ్యామ్ ప్రసాద్ లాల్

కరీంనగర్,మే 7 ప్రజాపాలన ప్రతినిధి : పోటీ పరీక్షల కోసం ప్రిపేర్ అవుతున్న అందరు కూడా మొదట మానసిక ఒత్తిడి నుండి బయట పడి లక్ష్యం వైపు మాత్రమే గురిపెట్టి దానికి అనుగుణమైన ప్రణాళికను రూపొందించుకుని ముందుకు సాగాలని కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ జీ.వి శ్యామ్ లాల్ ప్రసాద్ పిలుపు నిచ్చారు. ప్రతి అభ్యర్థి ఈ అవకాశాన్ని వినియోగించుకొని విజయం సాధించాలని కోరారు. శనివారం నాడు టి.ఫి.టీ.ఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో టి.వి.టీ.ఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పోరెడ్డి దమోధర్ రెడ్డి అధ్యక్షతన శ్రీ వికాస్ అకాడమీ వారి సౌజన్యంతో టెట్ మోడల్ టెస్ట్ కరీంనగర్ లోని ఓ గార్డెనే లో 9–00 నుండి 12. గంటల వరకు నిర్వహించిన మోడల్ పరీక్షకుకేంద్రాన్ని ఆయన హజరయ్యారు. ఈ సందర్భంగా జీవి శ్యావ్ుం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ ప్రభుత్వం 317 జీవో ద్వారా స్థానికులకు 95 శాతం ఉద్యోగాలలో అవకాశం కల్పించిందనిఅది అనుభవించే మొదటి బ్యాచ్ మీది కావడం ఎంతో అభినందనీయమని కొనియాడారు .ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు విజయాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. ఇంతటి చక్కటి ప్రోగ్రాం ను రూపొందించి నిర్వహించిన టి. పి. టి. ఎ .ఫ్ జిల్లా శాఖను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాధికారి సి హెచ్. వి .ఎన్ జనార్దన్ రావు మాట్లాడుతూ.. టి పి టి ఎఫ్ రూపొందించిన ఈ చక్కటి అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకొని తమ సామర్థ్యాన్ని పరీక్షించుకుని మెరుగైన ఫలితాల కోసం కృషి చేసి అందరూ ఉపాధ్యాయులు గా విజయం సాధించాలని కోరారు. టి. పి .టి. ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్ గారు మాట్లాడుతూ .. 1998 నుండి టి. పి. టి .ఎఫ్ ఆధ్వర్యంలో డీఎస్సీ మోడల్ టెస్టులు నిర్వహిస్తూ అభ్యర్థులకు ఎంతగానో ఉపయోగపడింది అని కొనియాడారు. తెలంగాణ మొత్తం లో ఇంత పెద్ద ఎత్తున మోడల్ టెట్ పరీక్ష నిర్వహించడం ఇదే మొదటిసారి అన్నారు. తెలంగాణలో ఖాళీగా ఉన్నటువంటి 22 వేల పైచిలుకు ఉన్న టీచర్ పోస్టు ల ఖాళీలు వెంటనే ప్రకటించి డీఎస్సీని కూడా నిర్వహించాలని డిమాండ్ చేశారు. అభ్యర్థులు మొక్కవోని ధైర్యంతో తమ లక్ష్యాన్ని సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టి.పి.టి.ఎఫ్ అదనపు ప్రధాన కార్యదర్శి నన్నే భోయిన తిరుపతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కిషన్రావు రాష్ట్ర కార్యదర్శి మాడుగుల రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. చంద్రశేఖర్ రావు. జిల్లా కార్యవర్గం రామచంద్రారెడ్డి , శ్రీనివాస్, బాలయ్య, టి. రాజయ్య,.బి. సంధ్య రాణి, జానకీదేవి, టి పి టి ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బి. పర్వ రాములు చైర్మన్ వెంకటేశ్వర్లు గారు మరియు 800 మంది అభ్యర్థులు పాల్గొన్నారు.

# వైభవంగాధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవం



మధిర మే 7 ప్రజా పాలన ప్రతినిధిమధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామంలో శనివారం పలు దేవాలయాల్లో అంగరంగ వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం వేదమంత్రాల సాక్షిగా పలువురు వేద పండితులచే నిర్వహించారు. గ్రామంలో నూతనంగా మూడు దేవాలయాల్లో స్వామివారి విగ్రహాన్ని ప్రతిష్ట చేయగా రెండు దేవాలయాల్లో ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు ఒకేసారి ఐదు దేవాలయాల్లో స్వామి వారి విగ్రహాలు ప్రతిష్ట ధ్వజ స్తంభం ప్రతిష్ట చేయటంతో రెండు రాష్ట్రాల నుండి భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు అంతేకాకుండా వివాహాలు చేసుకొని ఎక్కడెక్కడో ఉన్న ఆడపడుచులు గ్రామంలో జరుగుతున్న దైవ కార్యక్రమానికి హాజరై ఆలయాల్లో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు అందుకున్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు ఎటువంటి తొక్కిసలాట జరగకుండా పలుచోట్ల ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి మహా అన్నదానాన్ని నిర్వహించారు. ఈ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు రాణి దంపతులు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శీలం వెంకట రెడ్డి విద్యలత దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారి నాగేశ్వరరావు జిల్లా నాయకులు మల్లాది వాసు పట్టణ అధ్యక్షుడు కనుమూరి వెంకటేశ్వరరావు కౌన్సిలర్లు మేడికొండ కళ్యాణి కిరణ్ తొగరు ఓంకార్ వరలక్ష్మి శీలం వీరవెంకట రెడ్డి కంభంపాటి శివ,సర్వయ్య, రేగళ్ల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు

# మధిర ఎస్సీ కాలనీకు చెందిన దానిమ్మ మృతి పట్ల వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన వాసిరెడ్డి



మధిర మే 8 ప్రజా పాలన ప్రతినిధి ఆదివారం నాడు మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికురాలు 70కుమ్మా గిరి దానమ్మ అనారోగ్యంతో కన్నుమూత భౌతిక కాయాన్ని దర్శించి పూలదండ వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేసిన గత మధిర మేజర్ గ్రామ పంచాయితి సర్పంచ్ ,టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం టీడీపీసీనియర్నాయకులు రావికోటేశ్వరరావు 1982లో ఎన్ ఏం ఆర్ గా చేరిన దానమ్మ 2011లో పర్మినెంట్ అయి సర్వీసులో వుండే మృతి చెందారు గత 38 సంవత్సరాలుగా అంకితభావంతో పారిశుధ్య సేవలందించారని రామనాథం కొనియాడి, వారి కుమారుడు తెలుగుదేశం సభ్యుడుగా ఉన్న హమాలీ మేస్త్రీ కృష్ణకు మరియు కుమార్తెకు సానుభూతిని తెలియజేసి సంతాపాన్ని ప్రకటించారు నివాళులు అర్పించిన వారిలో చటారి నతానియేలు రెడపంగి నాగేసు తదితర కాలనీ పెద్దలున్నారు

# నేడు మధిరలో రాష్ట్ర మంత్రి పువ్వాడ పర్యటన



మధిరమే 8 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ మండల పరిధిలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్న మంత్రి అజయ్ కుమార్ తెలిపిన టీఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షుడు ఆధ్వర్యంలో సోమవారంం జరిగేమంత్రి పర్యటనలో ఎంపీ నామా జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ఎంఎల్సి తాతా మధు, కొండబాల తదితరులు హాజరుకానున్నారు.మంత్రి పర్యటన విజయవంతం చేయాలి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మధిర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తునేడు మధిరలో జరిగే మంత్రి పర్యటన వివరాలను మీడియాకి వివరించిన టిఆర్ఎస్ నాయకులు ఉదయం 10 గంటలకు ఖమ్మంపాడు గ్రామంలో నిర్మించి సొసైటీ గోడాన్ని ప్రారంభం చేస్తారు ఉదయం 10:30 గంటలకు అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఫౌంటెన్ ను ప్రారంభం చేస్తారు 11 గంటలకు మధిర పట్టణంలో 5.75 కోట్లతో నిర్మించనున్న ట్యాంక్ బండ నిర్మాణ పనులకు, 4. 70 కోట్లతో నిర్మించబోయే సమీకృత మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు 11.30 గంటలకు పువ్వాడ ఫౌండేషన్ ద్వారా స్థానిక మల్లాది వాసు నివాసంలో పేదలకు కుట్టు మిషన్లు పంపిణీ అనంతరం అల్పాహారం చేస్తారు ఉదయం 11 గంటల 45 నిమిషాలక ఆత్కూర్ లో అబ్బూరి రామకృష్ణ సంస్మరణ సభలో పాల్గొంటారు అనంతరం రెండు సెంటర్లో ఫౌంటెన్ ప్రారంభిస్తారు. టిఆర్ఎస్ నాయకులు విలేకర్ల సమావేశంలో వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పట్టణంఅధ్యక్షులు శ్రీనివాస్ వెంకటేశ్వరరావు వార్డు కౌన్సిలర్ మల్లాది వాసు మార్కెట్ యార్డ్ చైర్మన నాగేశ్వరరావు రైతుబంధ చైర్మెన్ వేణు వార్డు కౌన్సిలర్ అప్పారావ్ భాస్కర్ రెడ్డి నరేందర్ రెడ్డి జీవి రెడ్డి హరీష్ శ్రీనివాస్ మున్సిపల్ చైర్మన్ లతా టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రకృతి సిద్ధమైన మందులతో సంపూర్ణ ఆరోగ్యం

### ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ) : ప్రకృతిలో లభించే వన మూలికలతో తయారుచేసిన మందులతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు . ఆదివారం జూబ్లీహిల్స్ క్లబ్ లో గ్రీన్ క్యురిస్ సంస్థ సహజ సిద్ధంగా దొరికే ఉత్పత్తులతో తయారుచేసిన గో పెయిన్ జన్ను డాక్టర్ వసంత్ కుమార్ తో కలిసి ఆయన నగర మార్కెట్ లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రకృతిలో లభించే వనమూలికల విశిష్టత తెలిసి వచ్చిందని అన్నారు. సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇచ్చే లక్షణం కేవలం ఆయుర్వేద విధానంలోనే ఉందని అన్నారు. కీళ్లు, వెన్నునొప్పితో బాధపడుతున్న వారికి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా ఉపశమనం కలిగించే ఉత్పత్తులను తయారుచేయడం ఎంతో సంతోషకరమని అన్నారు. ప్రజలు సాధ్యమైనంత మేర వ్యాధినిరోధక శక్తిని పెంపొందించు కునేందుకు ప్రకృతిలో లభించే పలు రకాల ఉత్పత్తులను ఉపయోగించాలని డాక్టర్ వసంత కుమార్ కోరారు.

# లూపస్ వ్యాధిగ్రస్తులకు సహాయం కోసం లూపస్ పేషెంట్ సపోర్ట్ గ్రూప్

### రుమటాలజీ అసోసియేషన్ హైదరాబాద్ చాప్టర్




హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి ) : లూపస్ వ్యాధి గ్రస్తులకు ఆర్థిక, భౌతిక, మానసికంగా చేయూతని అందించేందుకు పేషెంట్ సపోర్ట్ గ్రూప్ ను ఏర్పాటు చేసినట్లు రుమటాలజీ అసోసియేషన్ హైదరాబాద్ చాప్టర్ వెల్లడించింది. మే 10 న ప్రపంచ లూపస్ డే ను పురస్కరించుకొని ఆదివారం లూపస్ వ్యాధి పై ప్రజలకు అవగాహన కలిగించేందుకు అనుభూతి పేరుతో సోమాజిగూడ హరిత ప్లాజా హొటల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రుమటాలజీ అసోసియేషన్ హైదరాబాద్ చాప్టర్ అధ్యక్షులు డాక్టర్ రాజ్ కిరణ్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ జుగల్ కిషోర్, వైద్యులు కీర్తి తలారి, సునీత తదితరులు పాల్గొని మాట్లాడారు. రుమటాలజీ కి చెందిన వంద రకాల వ్యాధుల లో లూపస్ వ్యాధి ఒకటి అని అన్నారు. దీర్ఘకాలిక జ్వరం, అలసట, బరువు తగ్గడం, కీళ్ల నొప్పులు, వాపు ముఖం, సీతాకోక చిలుక ఆకారంలో ఎర్రని దద్దుర్లు, జుట్టురాలడం, నోటి పూతలు మొదలగునవి ఈ వ్యాధి లక్షణాలు అని తెలిపారు. ఈ వ్యాధి సోకడం ద్వారా చర్మం, కీళ్లు, గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, మెదడు తో సహా శరీరంలోని అన్ని భాగాలను క్షీణింప చేస్తుందని అన్నారు. ఈ వ్యాధి దీర్ఘకాల వ్యాధి అని అన్నారు. దీనిని పూర్తిగా నయం చేయకపోయినా అత్యాధునిక వైద్య పద్ధతుల ద్వారా అరికట్టవచ్చని తెలిపారు. వివిధ కారణాల వల్ల రుమటాలజీ వ్యాధి పై అవగాహన లేకపోవడం వల్ల చాలామంది రోగులలో రుమటాలజిస్ట్ వద్దకు చేరుకునే ముందే వారి అవయవాలు బాగా దెబ్బతింటున్నాయని అన్నారు. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వివిధ రకాలుగా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నయన్ పటేల్, స్ఫూర్తి, ఫణి కుమార్, విజయ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# కెరెల్లి గ్రామంలో గ్రామ దేవతల ప్రతిష్ఠాపన



వికారాబాద్ బ్యూరో 08 వే ప్రజాపాలన :కెరెల్లి గ్రామం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలనే లక్ష్యంతో గ్రామ దేవతల ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించామని గ్రామ సర్పంచ్ కొత్తపల్లి నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం ధారూర్ మండల పరిధిలోని కెరెల్లి గ్రామంలో గ్రామ దేవతల ప్రతిష్ఠాపన కార్యక్రమం గ్రామ సర్పంచ్ కొత్తపల్లి నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యలు, వికారాబాద్ మార్కెట్ మాజీ చైర్మన్ సామ రాంచంద్రారెడ్డిలు హాజరయ్యారు. వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ మెతుకు సబితా ఆనంద్ వారి స్వగ్రామమైన కేరెల్లిలో గ్రామ సర్పంచ్ దంపతులు, గ్రామదేవతలు మైసమ్మ, పోచమ్మ, ఊరడమ్మ, రుక్కమ్మ, గాలి పోచమ్మ, గ్రామ నాభిశిల మరియు నాగ దేవతల విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఎంపీపీ విజయ లక్ష్మి హన్మంత్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ ముచ్చర్ల సంతోష్ కుమార్ గుప్తా, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, భక్తులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవం



వికారాబాద్ బ్యూరో 08 మే ప్రజాపాలన : శ్రీ భగీరథ మహర్షి జయంతి కార్యక్రమాన్ని ఆదివారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరములో జిల్లా వెనుకబడిన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ, ఎవరైనా కష్టపడి పట్టుదలతో అనుకున్నది సాధించే వారిని భగీరథునితో పోలుస్తారని, అలాగే ఎవరైనా కఠోర శ్రమ చేసి దేన్నైనా సాధిస్తే భగీరథ ప్రయత్నం చేశాడని కొనియాడుతారని ఈ సందర్భంగా భగీరథని చరిత్రను అయన కొనియాడారు. అయన ఆచరించిన కార్యాచరణ మహోన్నతమైనదని, అయన ఆలోచన విధానాన్ని అందరు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, జిల్లా వెనుకబడిన సంక్షేమ శాఖ అధికారి ఉపేందర్, సహాయ అధికారి భీంరాజ్, జిల్లా బిసి సంఘం అధ్యక్షులు రవి, ఉపాధ్యక్షులు కృష్ణ, సభ్యులు యాదయ్య, మహేందర్ లతో పాటు బిసి వసతి గృహ సంక్షేమ అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# అమ్మలందరికీ మెగాస్టార్ అభివందనములు





మదర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలతో సోషల్ మీడియా ఉదయం నుంచి వెడెక్కుతూనే ఉంది. సెలబ్రిటీలంతా తమ అకౌంట్ ద్వారా తల్లులందరికీ మదర్స్ డే విషెస్ తమదైన శైలిలో పోస్ట్ చేస్తున్నారు. తల్లి గొప్పతనం..ఔన్నత్యం గురించి ఎంతో గొప్పగా చెబుతున్నారు. తల్లి అనే పదానికి అసలైన అర్థాన్ని తెలియజెప్పే ప్రయత్నం చేస్తున్నారు.తల్లి గురించి బాలకృష్ణ సినిమా డైలాగుల్ని సైతం దింపేస్తున్నారు. తాజాగా ట్విటర్ వేదికగా మెగాస్టార్ చిరంజీవి అమ్మలందరికీ అభివందనములు అంటూ శుభాకాక్షంలు తెలిపారు. అలాగే తల్లితో గడిపిన కొన్ని మధుర క్షణాల్ని ఓ వీడియో రూపంలో పంచుకున్నారు. ఓసారి ఆవీడియోలోకి వెళ్తే చిరంజీవితో పాటు..ఈ ఈవీడియో లో పవన్ కళ్యాణ్..మెగా బ్రదర్ నాగబాబు కూడా ఉన్నారు. ముగ్గురు ఒకే సినిమా సెట్ లో కనిపిస్తున్నారు.ఆ సెట్ కి నేరుగా తల్లి అంజనా దేవిని తీసుకొచ్చారు. అక్కడే అన్నదమ్ములు..అంజన అమ్మ అంతా కలిసి భోజనాలు చేసారు. నలుగురు గ్రూఫ్ ఫోటో తీసుకున్నారు. బ్రదర్స్ ముగ్గురు అమ్మని దగ్గరుండి కారు ఎక్కించి ఇంటికి పంపించారు. ప్రస్తుతం ఈ వీడియో ప్రేక్షకాభిమానుల్ని ఆకట్టుకుంటుంది. వీడియో చివర్లో థాంక్యూ అమ్మ అంటూ మరోసారి విషెస్ తెలిపారు. ఇక చిరంజీవి హీరోగా నటించిన ఆచార్య ఇటీవల రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. రిలీజ్ అనంతరం చిరు సతీమణి సురేఖతో కలిస అమెరికా..యూరప్ ట్రిప్ వెళ్లారు. ప్రస్తుతం ఆ జంట వెకేషన్ లో ఉన్నారు. ఇక చిరంజీవి హీరోగా గాడ్ ఫాదర్ భోళా శంకర్ వాల్తేరు వీరయ్య చిత్రాలు తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే గాడ్ ఫాదర్ షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం భోళా శంకర్ షూట్ లో ఉన్నారు.

## మరోస్థాయిలో రిలీజ్ కాబోతున్న "బ్రహ్మాస్త్ర 1" సినిమా..!




ప్రస్తుతం మన ఇండియన్ సినిమా దగ్గర భారీ స్థాయిలో రిలీజ్ అవుతున్న పాన్ ఇండియా సినిమాలు ఏ రేంజ్ లో వండర్స్ నమోదు చేస్తున్నాయో చూస్తున్నాము. అయితే ఈ లిస్ట్ లో ఎక్కువగా మన తెలుగు నుంచే ఉండగా హిందీలో మాత్రం ఎప్పుడు నుంచో మంచి మోస్ట్ అవైటెడ్ గా వస్తున్న సినిమా ఒకటి ఉంది.ఆ చిత్రమే "బ్రహ్మాస్త్ర". తెలుగులో "బ్రహ్మాస్త్రం" గా రిలీజ్ కాబోతున్న ఈ సినిమాలో రణబీర్ కపూర్ మరియు ఆలియా భట్ లు హీరోయిన్ లుగా నటించారు. అలాగే మన తెలుగు నుంచి కింగ్ నాగార్జున కీలక పాత్ర చేశారు. మరి దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన ఈ సినిమా ఇప్పుడు ఇంటర్నేషనల్ లెవెల్లో మరోస్థాయి రిలీజ్ కాబోతున్నట్టు కన్ఫర్మ్ అయ్యింది.ప్రపంచ ప్రముఖ సంస్థ వాల్ట్ డిస్నీ స్టూడియోస్ వారు ఈ సినిమాలో చేరి ఈ చిత్రాన్ని ప్రపంచ స్థాయిలో ప్రెజెంట్ చేస్తున్నట్టుగా ఇప్పుడు కన్ఫర్మ్ అయ్యింది. అయితే ఫ్రాంచైజ్ గా ప్లాన్ చేసిన ఈ సినిమాలు అన్నిటిని ఇలా చేస్తున్నారా లేదా అనేది మాత్రం ఇంకా తెలియాల్సి ఉంది.

# సుధీర్ బాబు బుజాలు ఎందుకు తడుముకుంటున్నాడు?



సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా కీర్తి సురేష్ హీరోయిన్ గా పరశు రామ్ దర్శకత్వంలో రూపొందిన సర్కారు వారి పాట సినిమా విడుదల కు సిద్దం అయ్యింది. ఈనెల 12న విడుదల కాబోతున్న ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. తాజా గా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను యూసుఫ్ గూడ పోలీస్ లైన్స్ లో నిర్వహించడం జరిగింది.ప్రీ రిలీజ్ వేడుకలో పలువురు ప్రముఖులు హాజరు అయ్యారు. మహేష్ బాబు ఫ్యామిలీ నుండి మహేష్ బాబు యొక్క బాబాయి.. బావ మరియు మేనల్లుడు హాజరు అయ్యి మాట్లాడారు. సుధీర్ బాబు ప్రీ రిలీజ్ వేడుకలో ఆసక్తికర వ్యాఖ్యలు చేయడం జరిగింది. సుధీర్ బాబు ముఖ్యంగా మహేష్ బాబు వింటేజ్ లుక్ గురించి వ్యాఖ్యలు చేశాడు. జనాలు మహేష్ బాబు వింటేజ్ లుక్ లో కనిపించడం చాలా బాగుందని అంటున్నారు. ఆయనకు మాస్ క్లాస్ అనే తేడా లేదు. ఖచ్చితంగా వంద కోట్ల షేర్ నుండి ఈ సినిమా సందడి మొదలవ్వాలని కోరుకుంటున్నాను అన్నాడు. పాన్ ఇండియా సినిమాలని అంటున్నారు. కాని మహేష్ సినిమా లను పాన్ ప్రేక్షకులు చూస్తున్నారు.. అంటే అన్ని వర్గాల వారు వయసుల వారు చూస్తున్నారంటూ సుధీర్ బాబు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఇక ఈ సినిమాలో సుధీర్ బాబు తనయుడు దర్శన్ నటిస్తున్న విషయం తెల్సిందే. గతంలోనే ఈ విషయం రివీల్ అయ్యింది. మరోసారి సుధీర్ బాబు ఆ విషయాన్ని జనాలకు తెలియజేశాడు. ఈ సినిమాలో మా అబ్బాయి దర్శన్ నటించడం చాలా ఆనందంగా ఉందని చెప్పుకొచ్చాడు. సినిమాలో దర్శన్ నటించేంత వరకు మహేష్ కు కాని నమ్రత కు కాని తెలియదని సుధీర్ బాబు చెప్పుకొచ్చాడు.మహేష్ సినిమాలో దర్శన్ అనగానే నెపొటిజం తొక్క అంటూ కొందరు వ్యాఖ్యలు చేస్తారు. కాని దర్శన్ ను చిన్నప్పటి మహేష్ బాబు పాత్ర కోసం సరిగ్గా సెట్ అవుతాడు అనే ఉద్దేశ్యంతోనే తీసుకున్నారు తప్ప మహేష్ బాబు రికమండేషన్ లేదు అన్నట్లుగా సుధీర్ బాబు వ్యాఖ్యలు చేశాడు. ఈ వ్యాఖ్యలు చేస్తున్న సమయంలో మహేష్ బాబు నవ్వేశాడు.సుధీర్ బాబు చేసిన వ్యాఖ్యలను కొందరు కౌంటర్ చేస్తున్నారు. అసలు దర్శన్ ఈ సినిమాలో ఉండటం ను జనాలు పెద్దగా గుర్తించే అవకాశమే లేదు. అలాంటప్పుడు నెపోటిజం వరకు మాట్లాడుతారా అంటూ సుధీర్ బాబు వ్యాఖ్యలను తప్పుబడుతున్నారు. అయినా ఎవరు ఏం అనకుండానే నువ్వు ఎందుకు బుజాలు తడుముకుంటున్నావో మాకు అర్థం కావడం లేదు అంటూ నెటిజన్లు కొందరు కామెంట్స్ చేస్తున్నారు.

# ప్రాజెక్ట్ కే వెయిట్ మరింత పెరిగింది




ప్రభాస్ హీరోగా మహానటి ఫేం నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందుతున్న ప్రాజెక్ట్ కే షూటింగ్ ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ ఎత్తున వేసిన సెట్టింగ్ లో చిత్రీకరిస్తున్నారు. ఈ షెడ్యూల్ లో ప్రభాస్ తో పాటు చిత్ర యూనిట్ సభ్యులు పలువురు పాల్గొంటున్నారు. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపిక పదుకునే ఈ సినిమాలో హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెల్సిందే.బాలీవుడ్ స్టార్స్ అమితాబచ్చన్ మరియు దీపిక పదుకునే లు ఈ సినిమాలో నటించడం వల్ల ఉత్తరాది ప్రేక్షకుల్లో ప్రాజెక్ట్ కే పై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఈ సినిమాను దర్శకుడు నాగ్ అశ్విన్ రూపొందిస్తున్నాడు. తాజాగా ఈ సినిమాలో మరో బాలీవుడ్ స్టార్ ను నటింపజేయడం తో అంచనాలు మరింతగా పెరిగాయి.ఇటీవలే ప్రాజెక్ట్ కే లో మరో బాలీవుడ్ స్టార్ నటించబోతుంది అంటూ వార్తలు వచ్చాయి. ఆ వార్తలు నిజమే అన్నట్లుగా ప్రాజెక్ట్ కే వారు దిశా పటాని ని రంగంలోకి దించారు. దిశా పటాని ప్రస్తుతం ప్రాజెక్ట్ కే సినిమా షూటింగ్ లో పాల్గొంటుంది. ఆమె కు చిత్ర యూనిట్ సభ్యులు సాదర స్వాగతం పలికారు. ప్రాజెక్ట్ కే లో ఆమె కీలక పాత్రలో కనిపించబోతుంది.దిశా పటాని గతంలో తెలుగు సినిమా లోఫర్ లో మెగా హీరో వరుణ్ తేజ్ కు జోడీగా నటించిన విషయం తెల్సిందే. ఆ సినిమా నిరాశ పర్చడంతో బాలీవుడ్ లో సినిమాలు చేసింది. అక్కడ వరుసగా సక్సెస్ లు రావడంతో దిశా పటాని స్టార్ హీరోయిన్ గా మారిపోయింది. పెద్ద హీరోలకు మోస్ట్ వాంటెడ్ గా మారిన దిశా పటాని ఇప్పుడు ప్రాజెక్ట్ కే లో నటిస్తున్న నేపథ్యంలో ఖచ్చితంగా ఈ ప్రాజెక్ట్ వెయిట్ మరింతగా పెరిగినట్లే అంటున్నారు. బాలీవుడ్ స్టార్స్ అమితాబచ్చన్.. దీపికా పదుకొనే.. దిశా పటాని ఇంకా పలువురు స్టార్స్ ఈ సినిమాలో నటించడం వల్ల అంచనాలు ఉత్తరాది ప్రేక్షకుల్లో పెరిగి పోతున్నాయి. టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్ తో రూపొందుతున్న ఈ సినిమా ను వచ్చే ఏడాది లో ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే అవకాశం ఉంది. ఇది ఒక పాన్ వరల్డ్ మూవీ అన్నట్లుగా ఉంటుందనే నమ్మకంను యూనిట్ సభ్యులు వ్యక్తం చేస్తున్నారు.

# పాన్ ఇండియా వార్ కి కొత్త టీమ్ రెడీ




టాలీవుడ్ లో ఇప్పుడు ఎవరి నోట విన్నా వినిపిస్తున్న ఒకే ఒక్క మాట పాన్ ఇండియా.. పాన్ ఇండియా.. వరుసగా మన సినిమాలకు దేశ వ్యాప్తంగా భారీ డిమాండ్ ఏర్పడటంతో ఒక్కో స్టార్ పాన్ ఇండియా వైపు అడుగులు వేస్తున్నారు. ఇటీవల విడుదలైన పుష్ప ట్రిపుల్ ఆర్ కేజీఎఫ్ 2 దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించి రికార్డులు తిరగరాస్తుండటంతో మిగతా హీరోలు కూడా పాన్ ఇండియా బాట పట్టేశారు. ఒక్కరు కాదు ఇద్దరు కాదు ఏకంగా ఐదుగురు స్టార్లు పాన్ ఇండియా సినిమాలతో సిద్ధమవుతున్నారు.ముందు వరుసలో వున్న హీరో రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ. వెర్సటైల్ డైరెక్టర్ పూర్తి జగన్నాథ్ తో కలిసి విజయ్ దేవరకొండ చేస్తున్న చిత్రం 'లైగర్'. ఇదే సినిమాతో బాలీవుడ్ లోనూ అడుగుపెట్టబోతున్నాడు.పాన్ ఇండియా రేంజ్ లో ఐదు భాషల్లో విడుదల కానున్న ఈ మూవీ విజయ్ దేవరకొండకు తొలి పాన్ ఇండియా మూవీ కానుండటం విశేషం. ఇక ఆ తరువాత లైన్ లో వుంది రష్మిక మందన్న. ఇప్పటికే 'పుష్ప'తో ఆల్ మోస్ట్ పాన్ ఇండియా హీరోయిన్ అయిపోయిన రష్మిక ఇదే ఏడాది 'మిషన్ మజ్ను'తో బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తోంది.ఈ మూవీతో పాన్ ఇండియా వైడ్ గా ఫేమ్ ని సొంతం చేసుకోవాలనుకుంటోంది. ఈ మూవీతో పాటు బాలీవుడ్ లో 'గుడ్ బై' పేరుతో రూపొందుతున్న సినిమాలోనూ నటిస్తోంది. ఇందులో బాలీవుడ్ సూపర్ స్టార్ అమితాబ్ బచ్చన్ కూడా కీలక పాత్రలో నటిస్తున్నారు. దీనిపై కూడా రష్మిక భారీ అంచనాలు పెట్టుకుంది. ఇక వీరితో పాటు ఇదే ఏడాది నాగచైతన్య కూడా బాలీవుడ్ బాట పట్టాడు. అమీర్ ఖాన్ హీరోగా నటించిన 'లాల్ సింగ్ చద్దా'లో చై కీలక పాత్రలో నటించిన విషయం తెలిసిందే.హాలీవుడ్ బ్లాక్ బస్టర్ 'ఫారెస్ట్ గంప్' ఆధారంగా ఈ మూవీని రీమేక్ చేశారు. ఆగస్టు 11న ఈ మూవీ విడుదల కానుంది. అమీర్ ఖాన్ సినిమా కావడంతో దీనికి భారీ స్థాయిలో పబ్లిసిటీ వుంటుందని వరల్డ్ వైడ్ గా గుర్తింపు లభిస్తుందని పాన్ ఇండియా స్టార్ గా మారొచ్చని చై ప్లాన్ లో వున్నారు. అంతే కాకుండా ఈ మూవీ తరువాత తనకు బాలీవుడ్ లో ఆఫర్లు రావడం ఖాయం అని అంటున్నారు. రెండు లేదా మూడు భారీ నిర్మాణ సంస్థలు లైన్ లో వుండే అవకాశం వుందని కూడా వార్తలు వినిపిస్తున్నాయి.ఇక ఇదే ఏడాది అడివి శేష్ కూడా బాలీవుడ్ కు వెళుతున్నాడు. ఆయన నటించిన తాజా చిత్రం 'మేజర్'. ఈ మూవీని తెలుగుతో పాటు హిందీలోనూ ఏక కాలంలో నిర్మించారు. ఈ రెండు భాషలతో పాటు ఈ మూవీ మలయాళంలోనూ విడుదల కానుంది. ఇక వీరి తరువాత నేచురల్ స్టార్ నాని కూడా రెడీ అవుతున్నాడు. తను నటిస్తున్న 'దసరా' ప్రస్తుతం చిత్రీకరణ దశలో వుంది. ఈ మూవీని పాన్ ఇండియా వైడ్ గా తెలు హిందీతో పాటు తమిళ కన్నడ మలయాళ భాషల్లోనూ విడుదల చేయబోతున్నాడు. ఇలా ఐదుగురు హీరోలు పాన్ ఇండియా సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ దండయాత్రకు రెడీ అవుతుండటం విశేషం.

## తన లాస్ట్ రీమేక్ ని "భీమ్లా నాయక్" తో క్రాస్ చేస్తాడా?




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ లేటెస్ట్ గా అందుకున్న మాసివ్ హిట్ సినిమా అయినటువంటి "భీమ్లా నాయక్" కోసం తెలిసిందే. మళయాళ సూపర్ హిట్ సినిమా "అయ్యప్పణం కోషియం" కి రీమేక్ గా రానా మరో హీరోగా దర్శకుడు సాగర్ కే చంద్ర తెరకెక్కించిన ఈ చిత్రం ఈ ఏడాదిలో భారీ హిట్ గా నిలిచింది. అయితే ఈ సినిమా వెండితెరపై సక్సెస్ అయ్యింది. ఇక ఈరోజు ఫైనల్ గా బుల్లితెర మీదకి వస్తుంది. స్టార్ మా ఛానెల్లో ఫస్ట్ టైం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా సాయంత్రం 6 గంటలకి టెలికాస్ట్ అవుతుంది. అయితే మన బిగ్ స్టార్స్ సినిమాలు వస్తున్నాయి అంటే ఫస్ట్ టైం టెలికాస్ట్ పై మంచి అంచనాలు ఉంటాయి. అలాగే ఇప్పుడు భీమ్లా నాయక్ పై కూడా ఉన్నాయి. అయితే దీనికి ముందు పవన్ నటించిన "వకీల్ సాబ్" మంచి రికార్డు టీఆర్పీ ని నమోదు చేసింది. మరి ఈ సినిమా దానికన్నా పెద్ద హిట్టు.. సో ఈ సినిమా దానిని క్రాస్ చేస్తుందో లేదో చూడాలి.

PAY BACK TO SOCIETY SNEHA CLUB | SNEHA MACS

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం
కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల
కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989